Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 338 పేజీలు 8 వెల : 5 మంగళవారం 13 మే 2025




# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం

త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే

మన సైనికి శక్తిని చాటిన దళాలకు సెల్యూట్

జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం



ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం మితో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు ఆపరేషన్ సిందూర్ విజయవంతం పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం ఉగ్రతండాలను తుదముట్టించాం

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

రోగుల పాలిట వారు మాతృమూర్తులు

పలువరు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్



"విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను.

## సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యం

### 344కోట్లతో తోణం టెండర్ల పిలుపు: మంత్రి నిమ్మల

అమరావతి: సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు.

సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిం-టె-ండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.





## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

చెప్పినా వినని వారిని సైకో అంటారు

ఈటెల రాజేందర్ హాట్ కామెంట్స్



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ భేటీ

ఆర్థిక కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ

రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. భారత్-పాక్ ఉద్రిక్తతలు, దేశంలో జరిగిన పరిణామాల దృష్ట్యా సమావేశమయ్యారు. రాష్ట్రంలోని పరిస్థితులను గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం

ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి

పాక్‌ఓ పౌరులకు నష్టం కలగుండా దాడులు

ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం

అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు

ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉంచొచ్చని చెప్పున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి.




న్యూఢిల్లీ: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ

మిగతా 2లో

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో

లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం

మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు,

వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని

మిగతా 2లో



## రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ

బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు



## ఉద్రిక్తతలు తగ్గడంతో సానుకూల ధోరణి

భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

సంగారెడ్డి: కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశ ద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నారం, పటాన్‌చెరు మదర్సాల్లో చదువు చెప్పడానికి ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ప్రశ్నించారు. జిన్నారం వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏ కేసుల్లో వారిని అరెస్ట్ చేశారని నిలదీశారు. ఆ మదర్సా ఉనికి గురించి రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు.

## ఉద్రిక్తతలు తగ్గడంతో సానుకూల ధోరణి

ముంబై: భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసు కెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు- జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి 24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని అవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు- ఐఉఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8??? పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతంపెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఉఒఒలు) కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి
గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

## గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

హైదరాబాద్: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో



ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు.తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం÷- చేశాయని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు,
పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది.



పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు.
రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం
చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం
పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు.
భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.
పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల
వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు
తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.



### తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం

# విడుదల చేయాలి

ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐసీసీ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

**గుంటూరు:** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను
వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయం

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర చేపట్టాలని బిజెపి నిర్ణయించింది. 11 రోజులపాటు ఇది కొనసాగనుంది. ఈ నెల 13 నుంచి అంటే మంగళవారం నుంచే దీనిని చేపట్టబోతున్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో బిజెపి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట 11 రోజుల పాటు గ్రామగ్రామాన యాత్ర చేపట్టనుంది. మే 13న ప్రారంభం కానున్న ఈ తిరంగా యాత్ర ఈ నెల 23వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ యాత్రా ప్రచారం కొనసాగనుంది. తిరంగా యాత్ర నిర్వహణపై చర్చించేందుకు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు పలువురు పార్టీ అగ్రనేతలు ఆదివారం సమావేశమయ్యారు. తాజాగా సోమవారం కూడా తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో సమావేశమైన నడ్డా తుది కసరత్తు పూర్తి చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో చేపట్టబోయే ఈ ప్రచారంలో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు ప్రజలను సమీకరించనున్నట్లు భాజపా నేతలు తెలిపారు. ఈ యాత్రలో పలువురు కేంద్రమంత్రులు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ప్రధానంగా సైనిక బలగాల సామర్థ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, పాక్ దుర్నీతిని ఎండగట్టేలా యాత్ర సాగనుంది.

## భారత్,పాక్ డిజిఎంఎల స్థాయి మీటింగ్

### తాజా పరిస్తితుల్లో కాల్పుల విరమణపై చర్చలు

**న్యూఢిల్లీ:** సీజ్ ఫైర్ ఒప్పందం జరిగిన రెండు రోజుల తర్వాత ఇవాళ జరిగిన భారత్-పాకిస్థాన్ డిజిఎంఎల చర్చలు ముగిశాయి. హాట్‌లైన్ ద్వారా భారత్-పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్ అధికారులు చర్చలు జరిపారు. సుమారు గంటపాటు- కొనసాగిన ఈ భేటీ-లో కాల్పుల విరమణ విధివిధానాలపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. పలు ప్రతిపాదనలను ఇరు దేశాలు
ఈ సమావేశంలో పెట్టినట్టు- సమాచారం. ఈ చర్చల్లో ఇరు దేశాలసౌనికాదికారులు పాల్గొన్నారు. భారత్ నుంచి లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్‌ఘాయ్, పాక్ నుంచి మేజర్ జనరల్ కాశిఫ్ అబ్దుల్లా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఏప్రిల్ 22వతేదీన 26 మందిని పొట్టనబెట్టుకున్న పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థల స్థావరాలపై దాడి చేసింది. భారత సైన్యం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.

ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్-పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు

తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.

ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది.

# ఎమ్మిగనూరు మే 12 అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఆధ్వర్యంలో మే 20న కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు మే 12



సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యదర్శి బి గోవర్ధనమ్మ అర్బన్ కార్యదర్శి ఎస్ నాగ లచ్చిమి సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ ఐసిడిఎస్ లో గర్భవతులకు బాలింతలకు సున్నా ఆరు వయసు ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారని వీరికి ఎటువంటి సామాజిక పథకాలు అందడం లేదని రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రావిటీ అందడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు ఏళ్ల తరబడి సర్వీస్ ఉన్నవాళ్లు నేటికీ కనీస వేతనం అందరం లేదని తెలిపారు కార్మిక చట్టాలు కనీస వేతన చట్టం సామాజిక భద్రత చట్టం ఉన్నప్పటికీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కూటమి ప్రభుత్వం సీఎం గారు అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణి వయసున్నారని తెలిపారు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గొప్ప గొప్ప ప్రకటన చేస్తూ శ్రామిక మహిళలను మోసం చేస్తున్నారని ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని తెలిపారు గత ప్రభుత్వం అంగన్వాడీల పట్ల కక్ష సాధింపు చర్యలు వేధింపులు పోలీసులు చేత దౌర్జన్యాలు యస్మ చట్టాలు ఉపయోగించారని వీటన్నిటిని లెక్కచేయకుండా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా సంఘటితంగా సమరశీల ఉద్యమాలు చేసిన చరిత్ర అంగన్వాడీలకు దక్కిందని అన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రత్యక్షంగా 42 రోజుల సమ్మెలో గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు అంగన్వాడీల సమ్మెలోకి వచ్చి మా ప్రభుత్వం వస్తే మీకు కనీస వేతనం 26000 ఇస్తామని గ్రాచ్యూటీ ఇస్తామని పెన్షన్ ఇస్తామని ప్రమాణాలు చేశారని గుర్తు చేశారు నేటికీ కూటమి ప్రభుత్వం 11 మాసాలు అయినప్పటికీ అంగన్వాడీల పట్ల చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు ప్రధానమంత్రి యాపు సీఎం యాప్ కలెక్టర్ యాప్ తదితర యాప్లతో పని భారం పెంచుతూ శ్రమ దోపిడీ చేయిస్తున్నారని అన్నారు వీరికి పనికి తగ్గ వేతనం సాధనకై మరియు కేంద్ర

ప్రభుత్వం కార్మికుల హక్కుల చట్టాలు రద్దు చేయడానికి వ్యతిరేకిస్తూ మే 20న నాలుగు లేబర్ చట్టాలు రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని గ్రాట్యూటీ పెన్షన్ వారసత్వ హక్కు మెడికల్ సెలవులు తదితర అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యల సాధనకై మే 20న దేశవ్యాప్తంగా చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పిలిపించింది ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యు ఎం నాగలక్ష్మి మున్ని కే శైలజ పార్వతి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణరథంపై మెరిసిన శ్రీ పద్మావతి అమ్మవారు





తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి,మే 12.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్వర్ణరథంపై అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. స్వర్ణరథంపై అమ్మవారిని దర్శిస్తే తలచిన పనులు నెరవేరడంతో పాటు, మరో జన్మ ఉండదని అర్చకులు తెలిపారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా స్వర్ణరథం మంటపానికి తీసుకొచ్చారు. ఉదయం 9.45 గంటల నుండి స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది. బంగారు రథాన్ని అధిరోహించిన అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు శుక్రవారపు తోటలో స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు.

రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు

మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, డిప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాఫ్ లను మరియు స్మార్ట్ ఫోన్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ బన్సల్ తో కలసి అందజేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి,మే 12 :

తిరుపతి జిల్లాలోని తిరుపతి పార్లమెంట్ పరిధిలో గల విభిన్న ప్రతిభావంతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ల్యాప్ టాప్ లు మరియు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ నందు విభిన్న ప్రతిభావంతులకు సుమారుగా రూ. 13,92,000/- విలువ గల 24 ల్యాప్ టాఫ్ లు,(ఒక ల్యాప్ టాఫ్ విలువ 42,000), 24 టచ్






ఫోన్లను (ఒక టచ్ ఫోన్ విలువ రూ.16,000లు) జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు,విభిన్న ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏ వై శ్రీనివాసులు, సి ఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం



తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, మే 12.



వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, ఆండాల్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామి, విష్వక్సేనులవారు తొమ్మిది మంది దేవేరులతో ఊరేగింపుగా తనపల్లి రోడ్డులో గల పొన్నకాల్వ మండపానికి ఊరేగింపు చేరుకున్నారు.అనంతరం అక్కడ ఉదయం 9 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ళతో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకం చేశారు. అనంతరం సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు.

సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఊంజలసేవ, ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత సాయంత్రం 5 గంటలకు శ్రీగోవిందరాజస్వామివారు అక్కడినుండి బయలుదేరి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.గోవిందరాజస్వామివారు వచ్చే సమయంలో అమ్మవారి ఆలయంలో ఒక తలుపు మూసి ఉంచుతారు. బావగారైన గోవిందరాజస్వామివారు వచ్చారని పద్మావతి అమ్మవారు లోపలి నుండి ఆసక్తిగా తొంగి చూస్తారని, అందుకే ఆలయం ఒక తలుపు మూసి ఉంచుతారని పురాణాల ద్వారా తెలుస్తోంది. అక్కడ పూజాధికాలు ముగించుకుని గోవిందరాజస్వామివారు ఊరేగింపుగా ఆలయానికి బయలుదేరారు. రాత్రి 9.30 గంటలకు తిరిగి శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకోవడంతో పొన్నకాల్వ ఉత్సవం ముగుస్తుంది.

ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయంగార్లు,


ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈఓ శ్రీ ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ లు శ్రీ ఎ.వి.శేషగిరి, చిరంజీవి, ఆలయ ఇన్స్పెక్టర్ లు యు.ధనుంజయ, రాధాకృష్ణ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ‘అణుబూచి’ వల్లే యుద్ధం ఆగిందా...!?



భారత్-పాకిస్థాన్‌ల మధ్య హఠాత్తుగా కాల్పుల ఒప్పందం జరగడం వెనుక ఏమి జరిగింది..? ఎందుకు రెండు దేశాలు శాంతి ఒప్పందానికి వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య రాయబారాలు చేశాడు..? పాకిస్థాన్‌పై భారీగా యుద్ధం చేయడానికి అన్ని హంగులు సమకూర్చుకున్న భారత్ హఠాత్తుగా ఎందుకు వెనక్కు తగ్గింది...? సర్వ సిద్ధంగా ఉన్న సైన్యాన్ని వెనక్కు ఎందుకు రప్పించారు..? ఇలా ఎందుకు జరిగిందనే ప్రశ్నలకు చాలా జవాబులే ఉన్నాయి. వాస్తవానికి పాకిస్థాన్ తన పాత నక్క జిత్తులనే మరోసారి ప్రదర్శించిందని సైనికాధికారులు అంటున్నారు. ఆ దేశానికి యుద్ధం చేసే సామర్థ్యం లేదని, కానీ యుద్ధానికి ముందుగా వస్తుందని, దాన్ని కొనసాగించలేదని, అంతర్జాతీయంగా ఒత్తిడి తెచ్చి తరువాత తామే గెలిచామని ప్రకటించుకోవడం ఆదేశ ఆనవాయితీ అని, ఇప్పుడు మళ్లీ అదే పనిచేసిందని వారు అంటున్నారు. పహల్గాం దాడుల తరువాత భారత్ తనపైన విరుచుకు పడుతుందని పాకిస్థాన్‌కు తెలుసనని, గతంలో వలే భారత్ శాంతియుతంగా ఉండదని, దూకుడుగా వ్యవహరిస్తుందనే అంచనాతో పాకిస్థాన్ ముందుగానే అణు ఆయుధాల బెదిరింపులకు పాల్పడింది. ఆ దేశ మంత్రులు తమపై భారత్ దాడి చేస్తే అణ్వాయుధాలను వాడతామని పదే పదే బెదిరించారు. అణు ఆయుధాల గురించి మాట్లాడే దేశం పాకిస్థానేనని, చివరకు ఉత్తర కొరియా కూడా ఇంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడదని, కానీ పాకిస్థాన్ మాత్రం యధేచ్ఛగా అణ్వాయుధాలను ఉపయోగిస్తామని ప్రకటించడంతో..అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగిందని, దీంతో ఆపరేషన్ సిందూర్ ఆగిపోవాల్సి వచ్చిందంటున్నారు. ఆధునిక యుద్ధంలో అణ్వాయుధాల ప్రయోగం అంత చులకనగా జరగదని, కానీ..పాకిస్థాన్ హెచ్చరికలతో అమెరికా, ఇతర దేశాలు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు. అయితే నిర్ధారణ కాని వార్తల ప్రకారం పాకిస్థాన్ అణుబాంబును ప్రయోగాత్మకంగా అఫ్ఘన్ సరిహద్దుల్లో పేల్చిందని, దీని వల్ల అక్కడ రిక్టర్ స్కేల్‌పై 4.5 కంపనాలు వచ్చాయనే ప్రచారం సాగుతోంది. దీన్ని అమెరికా నిర్ధారించుకుందని, దాంతోనే భారత్, పాకిస్థాన్‌ల మధ్య శాంతిఒప్పందం కుదిర్చిందనే ప్రచారం సాగుతోంది. అయితే...దీన్ని ఎవరూ నిర్ధారించడం లేదు. కాగా. .అణుబూచితోనే.. అంతర్జాతీయ ఒత్తిడి తెచ్చి కాల్పుల విరమణ ప్రకటన చేయించి...పాకిస్థాన్ తాను గెలిచానని సంబరాలు చేసుకుంటోంది. దీనిపై భారత్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

# రాకెట్లా దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్లు




సోమవారం నాడు భారత స్టాక్ మార్కెట్లు రికార్డులు సృష్టించాయి. ఉదయం మార్కెట్ తెరుచుకున్న వెంటనే లాభాలు నమోదు చేయడం ప్రారంభమైంది. ముందుగా గిఫ్ట్ నిఫ్టీ నాలుగు వందలకు పైగా లాభాలతో ప్రారంభమైంది. దీంతో..నిఫ్టీ ఆరంభంలోనే గ్యాప్ అప్ అయింది. గ్యాప్ అప్ తరువాత ఇక నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీ, సన్సెక్స్ ఇలా వరుసగా అన్ని సూచీలూ భారీ లాభాల్లో ముందంజ వేశాయి. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల ఒప్పందం నేపథ్యంలో ఉద్రిక్తతలు తక్కువ కావడంతో ఈ ర్యాలీ బలంగా సాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ సుమారు 82,500 వద్ద ముగిసింది, నిఫ్టీ 24,900 కిందగా ముగిసింది. ఈ రెండు సూచీలు సుమారుగా 3.7% పెరిగాయి. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పులు ఆపే ఒప్పందం వార్త మార్కెట్‌కు సానుకూల భావనను కలిగించింది. ఈ ఉత్సాహానికి మరో కారణం స్విట్జర్లాండ్ నుండి వచ్చిన సానుకూల వార్తలు. అక్కడ అమెరికా-చైనా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలపై ఉన్నతస్థాయి చర్చలు జరగ్గా, రెండు దేశాలు “ముఖ్యమైన అవగాహన”కు వచ్చాయని సంకేతాలు ఇచ్చాయి. ఈ వార్తల ప్రభావంతో అమెరికా స్టాక్ ఫ్యూచర్స్ 400 పాయింట్లు పెరిగాయి. ఈ గ్లోబల్ విశ్వాసాన్ని ఆసియా మార్కెట్లు కూడా ప్రతిబింబిస్తున్నాయి. జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా మార్కెట్లు కూడా ప్రారంభంలోనే లాభాలు నమోదు చేస్తున్నాయి. ఇది ప్రపంచంలో డీ-ఎస్కలేషన్ (ఉద్రిక్తతలు తగ్గించడం) మరియు ఆర్థిక సహకారం పట్ల ఆశలను వ్యక్తం చేస్తోంది.

మార్కెట్లు పెరగడానికి 3 ముఖ్యమైన కారణాలు:

**1. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందం:**

సరిహద్దుల వద్ద కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత, భారత్ మరియు పాకిస్తాన్ కాల్పులు ఆపాలని ఒప్పందానికి వచ్చాయి. ఇది ప్రాంతీయ మార్కెట్లకే కాకుండా దౌత్య రంగానికి కూడా ఊపిరి పీల్చుకునే అవకాశం కల్పించింది. ఈ ఒప్పందం, ఇరు దేశాల సైనికాధికారుల మధ్య చర్చల తర్వాత కుదిరింది. దీనికి ముందు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడంతో భారత్ ఘాటుగా ప్రతిస్పందించింది.

**2. అమెరికా-చైనా వాణిజ్య చర్చలు:**

అమెరికా-చైనా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలు కొంతవరకు పరిష్కార దిశగా నడుస్తున్నాయనే సంకేతాలు మార్కెట్లలో సానుకూలత కలిగించాయి. స్విట్జర్లాండ్‌లో జరిగిన చర్చల తర్వాత అమెరికా ఖజానా మంత్రి స్కాట్ బెసెంట్ ఈ సమావేశాలు “చాలా ఫలదాయకంగా” జరిగాయని చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్ ఈ చర్చల ఫలితంగా

“ముఖ్యమైన అవగాహన”కు వచ్చామని తెలిపారు. త్వరలోనే సంయుక్త ప్రకటన వెలువడనుంది.

**3. అమెరికా ఫ్యూచర్ మార్కెట్ల లాభాలు:**

అమెరికా తాలూకు స్టాక్ ఫ్యూచర్స్ 400 పాయింట్లు పెరిగాయి. ఇది అమెరికా-చైనా మధ్య ట్రేడ్ టారిఫ్ చర్చల్లో పురోగతికి సంకేతంగా భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ఉదయం 9 గంటలకు (US Eastern Time) ఈ విషయంపై అధికారిక ప్రకటన చేయనున్నారు. గత శుక్రవారం డౌ జోన్స్ 119 పాయింట్లు తగ్గింది, ఎస్&P 500 స్వల్పంగా తగ్గగా, నాస్డాక్ తగ్గకుండా ముగిసింది.

# 1.32 కోట్లతో కె జి బి ఎస్ జూనియర్ మహిళా కళాశాల కు భూమి పూజ





మైదుకూరు(బ్రహ్మంగారి మఠం)మే12.



ఒక కోటి 32 లక్షల రూపాయలతో కేజీబీఎస్ మహిళా జూనియర్ కళాశాలకు సోమవారం ఉదయం మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ పీవో నిత్యానందరాజు డి గురువిరెడ్డి కేజీబీవీ ప్రిన్సిపల్ అనూష ఎస్ఐ శివప్రసాద్ ఆర్ డబ్ల్యు ఎస్ వెంకటేష్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి మల్లికార్జునరెడ్డి పూజ శివ సుధాకర్ సాంబశివారెడ్డి ఇతర సర్పంచులు ఎంపీటీసీలు తదితర నాయకులు తో పాటు కేజీబీఎస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అనంతరం శాసనసభ్యులు పాఠశాల మొత్తం పరిశీలన చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనూష గారు పాఠశాలకు సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణ మే ఆ పనులను పూర్తి చేయాలని ఆయా శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు

# ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

**కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ**

బెంగళూరు: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో,

అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

# జిల్లాలో ఆదర్శ విద్యా మండలం గా తీర్చిదిద్దుతా.

## మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) మే 12

కడప జిల్లాలో బ్రహ్మంగారిమఠం మండలాన్ని ఆదర్శ విద్యా మండలంగా తీర్చిదిద్దుతామని మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ గారు ధీమా వ్యక్తం చేశారు సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి అందులో మహిళా జూనియర్ కళాశాల భవనాలకు భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో ఇప్పటికే మోడల్ స్కూల్ లతోపాటు నవోదయ పాఠశాల కు కూడా ఇటీవలే భూమి పూజ చేసామన్నారు ఈ పాఠశాలల ద్వారా కడప జిల్లాలోని ఆదర్శ విద్యా మండలంగా తీర్చిదిద్దామని శాసనసభ్యులు పేర్కొన్నారు అది కాకుండా బ్రహ్మంగారిమఠం నా సొంత మండలం అని ప్రత్యేక శ్రద్ధతో విద్య పట్ల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆట స్థలం లేదని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అనూష తెలపడంతో అక్కడ పిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాలుగా ఉపయోగపడే విధంగా పాఠశాల కు పాత స్థలాన్ని ఏర్పాటు చేస్తామని అందుకు కావలసిన స్థల సేకరణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే కేజీబీవీఎస్ పాఠశాలలో ఇప్పటికే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్ ఉండటం వల్ల విద్యుత్తు తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలపడంతో వెంటనే డబుల్ పేస్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు విద్యార్థులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించిన శాసనసభ్యులు అక్కడ హ్యాండ్ పంపును వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు అలాగే కస్తూర్బా పాఠశాలలో లైటింగ్ తక్కువ ఉందని దానికి కావలసిన విద్యుత్తు లైట్లు పాఠశాల లోపల వేయడంతోపాటు చుట్టూ ప్రహరీ గోడ చుట్టూ ప్రహరీ గోడ వెంట లైట్లు అమర్చారని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడంతోపాటు తక్షణమే ఆ పని పూర్తి చేయాలన్నారు అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అప్డేట్ చేసి కళాశాలను నడుపుతుండటంతో అక్కడ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి సంశుద్ధంతో ఫోన్లో మాట్లాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు దానికి స్పందించిన డిఇఓ గారు కావలసిన పోస్టులను పాఠశాల తెలిసేలోపు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే గారికి హామీ ఇచ్చారు అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలందరూ తమ పిల్లలను కేజీబీఎస్ తో పాటు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఉన్నటువంటి కళాశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విద్యార్థులు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలో విద్యార్థిని విద్యార్థులను విరివిగా చేర్పించాలని ఆయన పేర్కొన్నారు పాఠశాలలు కళాశాలలో కావలసిన అన్ని రకాల సదుపాయాలతో పాటు ల్యాబ్ తదితర పరికరాలను కూడా అన్నిచోట్ల ఏర్పాటు చేయించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు విద్యలో వెనుకబడిన ఈ మండలం రాబోయే రోజుల్లో జిల్లాలోని మొదటి స్థానంలో నిలిపి ఆదర్శ విద్యా మండలంగా తీర్చిదిద్దేందుకు కోసం తనతో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు విద్యాలయాల్లో ఎక్కడ ఏ సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి ఆ సమస్యలను పరిష్కరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ పీవో నిత్యానందరాజు డీఈ గురివిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ అనూష ఆర్ డబ్ల్యు ఏ ఈ వెంకటేష్ తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి మల్లికార్జునరెడ్డి సాంబశివరెడ్డి పూజా శివ మల్లేపల్లి సుధాకర్ నాగయ్య శీలం నరసింహులు తదితర నాయకులు తో పాటు కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

## ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు, మే 12:- అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇంచార్జి కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు....పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు...అలాగే అర్జీదారులతో గౌరవపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 23, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 23, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ పిడి, డ్వామా పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

గ్రామ సభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించండిగ్రామ సభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. తద్వారా గుర్తించిన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. 25 వేల సిసిఆర్సి కార్డుల జారీ చేయాలని జిల్లాకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు.. ముందుగానే అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి సీసీఆర్సీ కార్డులు ఇప్పించిన ఎడల వారు ప్రైవేట్ వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకోకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవచ్చునన్నారు.. గ్రామసభలు ఏర్పాటు చేసుకునేందుకు షెడ్యూల్ ను తయారు చేసుకోవాలని, అదే విధంగా గ్రామసభలు ఎప్పుడు నిర్వహిస్తున్నారనే విషయాన్ని ప్రజలకు ముందుగానే తెలియచేయాలని సూచించారు. దేవాదాయ శాఖ , వక్ఫ్ శాఖల అధికారులు కూడా ఈ అంశంలో తగిన చర్యలు తీసుకోవాలని, వాటికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 5 రోజులలో విచారణ చెయ్యకపోతే రిలే దీక్ష

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీవీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి శివైక్యం చెందిన నాటి నుంచి నేటి వరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అనుబంధ దేవాలయం శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం పరిసర ప్రాంతంలో జరిగిన అభివృద్ధి పనులు టెండర్లకు సంబంధించిన పనులపై సమగ్ర విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారి మఠం శాఖ డిమాండ్ చేస్తుంది 15 రోజులలో విచారణ చెయ్యకపోతే రిలే దీక్షలను పార్టీ తరఫున చేపడతామని బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పనుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని పనులు కనిపించడం లేదన్నారు. దాతల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వారి పేర్లు శిలాఫలకాల పై వేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు . తల నీలాల వెంట్రుకలు నిత్యవసర వస్తువుల సరఫరా పై సమగ్ర చేపట్టాలన్నారు వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరిగిన అవినీతిపై కూటమి ప్రభుత్వములోనైనా నిగ్గు తేల్చాలన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో కొన్ని వినతులు.

ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (%AIYF%) స్టేట్ కౌన్సిల్... స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బి.నాగరాజు, నగర అధ్యక్షులు బీరప్ప, తదితరులు... కర్నూలు నగరం లో గత చాలా రోజుల నుండి కలర్స్, అనూష్, హెర్ అండ్ స్కిన్ సెంటర్లు ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతూ ప్రజల ఆరోగ్యం ఇబ్బంది పడేలా చేస్తున్నారు. కావున అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హొలగుంద మండలం మార్లమడికి గ్రామ రైతులు కె కర్రెన్న, నల్లారెడ్డి, ఎన్ భాస్కర్, గోవర్ధన్, రాము, తదితర రైతులు, మా గ్రామములో ఈ సంవత్సరం జొన్న పంట వేసినాము, రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై వారిచే జొన్నలను కొనుగోలు చేశారు, అయితే ఇంకా కొంతమంది రైతుల వద్ద దాదాపు 700 క్వింటాళ్ల జొన్నలు ఉన్నాయి, వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కర్నూలు నగరం గోపినగర్ నివాసి జగన్నాథ్ రెడ్డి, నాకు కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 405 లో ఒక్క ఎకరా 49 సెంట్లు, సర్వేనెంబర్ 410 లో ఒక్క ఎకరా 68 సెంట్లు భూమి కలదు, ఈ భూమి మా పెద్దల ఆస్తి ఈ భూమి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# టూత్‌పేస్ట్‌తో పళ్లేకాదు.. ఇవి కూడా మెరిపించేయండి..!





మన పళ్లను తళతళ మెరిపించడమే కాదు.. ఇంకా చాలా పనులే చేస్తుంది. టూత్‌పేస్ట్ ఇంకా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చు.. ఏమి శుభ్రం చేయడానికి ఉపయోగ పడుతుందో ఈ స్టోరీలో చూద్దాం. కొన్నిసార్లు అనుకోకుండా కాఫీ కప్పు చేయి జారి.. నేలపై పడితే ఈజీగానే శుభ్రం చేసుకోవచ్చు. కానీ, అవి గోడ మీద పడితేనే.. ఆ మరకలను తొలగించడం చాలా కష్టం. ఈ మరకలను తొలగించడానికి టూత్‌పేస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. గోడపై టూత్‌పేస్ట్ మరకలను తొలగించడానికి.. టూత్‌పేస్ట్‌ను మరకలపై అప్లై చేసి రుద్దండి. అలా కొన్ని నిమిషాలు వదిలేసి.. ఆ తర్వాత తడి క్లాత్‌తో తుడవండి. ఇలా చేస్తే మరకలు మాయం అవుతాయి. వెండి సామన్లు క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతుంటారు. టూత్‌పేస్ట్‌తో వెండి సామాన్లను తళతళ మెరిపించవచ్చు. టూత్‌పేస్ట్‌ను వెండి సామాన్లకు అప్లై చేసి.. ఆ తర్వాత తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్దండి. ఆ తర్వాత నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా చేస్తే.. వెండి సామాన్లు నలుపు పోయి.. మంచిగా మెరుస్తాయి.

తెల్ల షూస్ త్వరగా మాసిపోతాయ్. వీటిని పూర్వస్థితికి తీసుకురావడం కాస్త కష్టమనే చెప్పాలి. మీ వైట్ షూస్ తిరిగి మెరవాలంటే.. టూత్ పేస్ట్ సహాయపడుతుంది. చెంచా చొప్పున వైట్ టూత్‌పేస్ట్, బేకింగ్ సోడా తీసుకొని, కొద్దిగా నీటిని కలిపి మరకలు ఉన్న చోట రాయండి. నీటితో తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్ది, ఆపై తడి వస్త్రంతో తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి. ఫోన్ ట్రాన్స్‌పరెంట్ కవర్లు.. కొన్ని రోజుల తర్వాత పసుపు రంగులోకి మారతాయి. వాటిని తిరిగి మెరిపించడానికి.. టూత్‌పేస్ట్ సహాయపడతాయి. మీ ఫోన్ కవర్ మీద.. దాని మీద కొన్ని నీళ్లను చిలకరించి, తెల్లని పేస్టుతో రుద్ది కాసేపు అలా వదిలేయండి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే కొత్తదానిలా కనిపిస్తుంది.

# ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..







ఎన్ని ఏళ్ళొచ్చినా యంగ్‌గా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, తెలిసీతెలియక చేసే కొన్ని తప్పుల వల్ల త్వరగా ముసలివారైపోతారట.. అవేంటో తెలుసుకోండి. ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..వయసు పెరుగుతుందంటే ఎవరికైనా అందంగా కనిపించే విషయంలో కాస్తా భయమే ఉంటుంది. అందుకే ఎప్పుడు కూడా చిన్నవారిగానే కనిపించేందుకు యంగ్ లుక్‌ని ఇచ్చే క్రీమ్స్, ప్రోడక్ట్స్ వాడడం, మంచి డైట్, ఎక్సర్‌సైజ్ చేయడం వంటి ఫాలో అవుతారు. తమని తాము చిన్నవారిలా చూసుకునేందుకు ఆరాటపడతారు. కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. అవేంటో తెలుసుకోండి.



ఎక్కువగా పని.. సామర్థ్యానికి మించిన పని చేయడం వల్ల త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపించేలా చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఏ పని అయినా పట్టుదలతో పాటు క్రియేటివిటీగా చేస్తే త్వరగా పనులు పూర్తవ్వడమే కాకుండా శ్రమ తగ్గుతుంది. కాబట్టి, స్మార్ట్‌గా ఆలోచించి అలా పనిచేయడం చాలా ముఖ్యం. అతిగా తినడం.. మనం ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎంత ముఖ్యమో, అందంగా కనిపించడంలోనూ డైట్ అంతే కీ రోల్ పోషిస్తుంది. ఆహారం ఎంత తినాలో తెలిసి ఉండడం చాలా ముఖ్యం.



ఫుడ్ ఎక్కువగా తిన్నా, తక్కువగా తిన్నా అంత మంచిది కాదు. ముఖ్యంగా ఎక్కువగా తిన్నామంటే బరువు పెరిగి త్వరగా ముసలి వారిలా కనిపిస్తారని చెబుతున్నారు నిపుణులు.

నిద్ర.. ఇది కూడా త్వరగా ముసలివారిలా కనిపించేలా చేస్తుంది. ఎక్కువగా నిద్ర పోయినా, అసలే నిద్రలేకపోవ డం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే నిద్రసరిగ్గా ఉండేలా చూసుకోండి.

చివరిగా.. వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వస్తుంది. దానికి కంగారు పడాల్సిన అవసరం లేదు. కానీ, మనసులో ముసలితనం వచ్చినట్టుగా ఫీల్ అయితే వయసులో కూడా ముసలివారిలానే ఫీల్ అవుతారు. కాబట్టి, థింక్ యంగ్.. స్టే యంగ్..

# గ్యాస్, ఎసిడిటీ సమస్యలు రావు..!







ఈ రోజుల్లో పని ఒత్తిడిని తట్టుకోవాలంటే.. ఏడాదికి ఒకసారైనా టూర్లకు వెళ్లాల్సి ందే. తెలియని ప్రదేశాలకు వెళ్తే.. మనలో తెలియని ఉత్సాహం నిండుతుంది. ఈ రోజుల్లో చాలామంది గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. ఇలాంటి వారు టూర్స్‌కు వెళ్తినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. జీర్ణ సమస్యల వల్ల.. టూర్ కూడా సరిగ్గా ఎంజాయ్ చేయలేరు. విహారయాత్రకు వెళ్లేవారు.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలు ఉండవని నిపుణులు అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువ గా తినండి..కొంతమంది బ్రేక్‌ఫాస్ట్ హెవీ గా తింటూ ఉంటారు. టూర్లకు వెళ్లినప్పు డు హెవీగా తింటే.. రోజంగా హెవీగా, ఇబ్బందిగా అనిపిస్తుంది. దీంతో, ఏ పనీ సరిగ్గా చేయలేరు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువగా తిన్నా.. త్వరగా నీరసం వచ్చేస్తుంది. మీరు టూర్‌లో ఉన్నప్పుడు మీ బ్రేక్‌ఫాస్ట్‌లో నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటి బలవర్ధకమైన ఆహారం చేర్చుకోండి. ఇలా చేస్తే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు.


ఫ్రెష్ ఫుడ్ తినొచ్చు.. కొంతమంది టూర్లకు వెళ్లినప్పుడు.. లోకల్ ఫుడ్ తినడానికి జంకుతారు. అవి పడకపోతే.. హెల్త్ పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. అయితే తాజాగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు నిపుణులు. ఒకేసారిగా కాకుండా.. మితంగా ఎక్కువసార్లు తింటే మంచిది.

ఇంటి నుంచి తీసుకెళ్లండి.. కొంతమందికి బయట ఫుడ్ పడదు. కాబట్టి, ఇంటి నుంచే కొన్ని రకాల పదార్థాలను తీసుకెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ బయట ఫుడ్ తిన్నా.. ఒకేసారి ఎక్కువగా కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తింటే ఎలాంటి సమస్యా ఉండదు. కొంతమంది అజీర్తి సమస్యలతో టూర్ ఎంజాయ్ చేయలేరు. ఇలాంటి వారు వారి డైట్‌లో పెరుగు తప్పకుండా తీసుకోవాలి. అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం కోసం క్రమం తప్పకుండా నీళ్లు తాగుతుండాలి.

# కాలి గోర్ల చివర్లలో నొప్పి, వాపుగా ఉందా..







చాలా మందికి కాలి బొటనవేళ్ళల్లో నొప్పిగా ఉంటుంది. చివర్లకి వాపు వచ్చి నొప్పిగా అనిపిస్తుంది. దీనికి గోళ్ళ ఫంగస్ కారణం. మరి దీనికి ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. నెయిల్ ఫంగస్. గోర్లలో ఫంగస్ కారణంగా చాలా సార్లు సమస్య వస్తుంది. దీంతో వేళ్ళలో నొప్పి ప్రారంభమవుతుంది. అది అలానే కొనసాగితే గోర్ల ఆకృతి, రంగు కూడా మారుతుంది. దీనికి చక్కని ఇంటి చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. కారణాలు.. గోర్ల నొప్పి, పుండ్లు కావడానికి కొన్నిసార్లు సరిగా క్లీన్ చేయకపోవడం, ఇన్ గ్రోన్ టో నెయిల్స్ కారణంగా సమస్య వస్తుంది. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. దీని వల్ల నొప్పి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని ఇంట్లోనే తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

యాపిల్ సైడర్ వెనిగర్.. ఇందులో ఎక్కువగా యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాస్తా నీటిలో యాపిల్ సైడర్ వెనిగర్ వేసి అందులో పాదాలని ఉంచండి. ఎసిటిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఏండే ఈ వెనిగర్ మీ యాసిడ్ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని తగ్గించడంలో హెల్ప్ అవుతుంది. దీని వాసనని తట్టుకోలేని వారు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలపొచ్చు.

బ్లాక్ టీ.. గోళ్ళ ఫంగస్ సమస్యని దూరం చేసేందుకు బ్లాక్ టీ కూడా టానిక్‌లా పని చేస్తుంది. ఇది గోళ్ళ ఫంగస్, ఇన్ఫెక్షన్ పెరుగుదలని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. దీని కోసం మీరు డీకాషన్ తయారు చేసి అది గోరువెచ్చగా అయ్యాక కాళ్ళని అందులో నానబెట్టండి.





వెల్లుల్లి.. వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇందులో అలిసిన్ అనే యాంటీ ఫంగల్ ఏజెంట్ ఉంది. దీనిని నేరుగా దంచి పెట్టడం లేదా రసం రాయండి. అరగంట అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా ఫంగస్‌కి కారణమయ్యే తేమని గ్రహించగలదు. బేకింగ్ సోడాను కొద్దిగా నీటితో కలిపి పేస్టులా చేయండి. దీనిని ఇన్‌గ్రోన్ గోర్ల చుట్టూ రాయండి. 15 నుండి 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితతో క్లీన్ చేయండి.


నిమ్మరసం.. అనేక రకాల ఆరోగ్య సమస్యలకి పరిష్కారమని చెప్పొచ్చు. ఇన్ఫెక్షన్లని దూరం చేయడానికి నిమ్మరసం బాగా పనిచేస్తుంది. నిమ్మరసాన్ని రాయడం వల్ల సమస్య చాలా వరకూ తగ్గుతుంది.

# యాంటీ ఆక్సిడెంట్ రిచ్ డైట్..









రోజంతా అలసటగా అనిపిస్తుందా..? ఎలాంటి కారణంగా లేకుండాకండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారా..? మీ చర్మం నిర్జీవంగా మారిందా..? నీరసంగా, నిస్సత్తువగా ఉంటుందా..? మీ సమాధానం అవునూ అయితే.. మీ ఆహారంలో యాంటీఆక్సిడెంట్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు.. మీ శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్, ఆక్సిడెంట్లను బయటకు పంపడంలో యాంటీఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుంటే.. ఇమ్యూనిటీ వీక్ అవుతుంది, ఆరోగ్యం క్షీణిస్తుంది. అందుకే, మన డైట్‌లో యాంటీఆక్సిడెంట్ రిచ్ ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. యాంటీఆక్సిడెంట్ వల్ల టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.. హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు తమ స్వంత ఎలక్ట్రాన్‌లను దానం చేసి.. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేస్తుంది. ఈ ప్రక్రియ మీ శరీర కణాలలోని.. ఇతర అణువులకు హాని కలిగించే.. ఆక్సిడెంట్ల గొలుసు ప్రతిచర్యను విచ్ఛిన్నం చేస్తుంది.

శక్తిని మెరుగుపరుస్తుంది.. ఇది శరీరాన్ని డిటాక్స్ చేసి.. శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది మీ శరీరానికి శక్తిని అందిస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ న్యూట్రిషన్‌లో ప్రచురించిన పరిశోధన ప్రకారం, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల "ఏరోబిక్ గ్లూకోజ్ మెటబాలిజం" ద్వారా శక్తి ఉత్పత్తిని పెంచవచ్చు.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను నాశం చేసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. ఇది ధమనుల ద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని, గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుందని.. అధ్యయనాలు చెబుతున్నాయి.

చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.. యాంటీఆక్సిడెంట్లు.. చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షిస్తాయి. మీ కణాలలో రక్త ప్రసరణను పెంచుతాయి, చర్మ తేమను నిర్వహిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. వృద్ధాప్య ఛాయలు తర్వగా రాకుండా అడ్డుకుంటాయి.

కంటి చూపును రక్షిస్తాయి.. పీర్ - రివ్యూడ్ జర్నల్ ప్రకారం ఆకుపచ్చ కూరగాయలలో ఉండే.. లుటిన్, జియాక్సింతిన్ వంటి పోషకాలు యాంటీఆక్సిడెంట్‌లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. విటమిన్ సి, ఇ కూడా యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సమస్యలను నివారిస్తాయి.

ఈ ఫుడ్స్‌లో ఉంటాయి.. యాంటీ ఆక్సిడెంట్లు ఆహారం ద్వారానే వస్తాయి. ఆకు కూరలు, కాయగూరలు, పండ్లలోనే ఇవి లభిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. ఎక్కువగా క్యారెట్, క్యాబేజీ, టమాట, ఉల్లి, దుంపలు, బీన్స్, చిక్కుళ్లు, యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయి, గ్రీన్ టీ, ఆలీవ్ ఆయిల్, తెనే లాంటి వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా కనిపిస్తాయ్.

# బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పక్కా..





బొప్పాయి పండు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. దీనిని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి. రోజూ బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పొందడం పక్కా. పిల్లల నుంచి పెద్దల వరకూ ఇష్టపడే పండ్లలో బొప్పాయి పండు ఒకటి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ బొప్పాయి రసాన్ని 30 నుండి 50మిల్లీ లీటర్ల వరకూ రోజూ తీసుకుంటే కొన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు నిపుణులు.

హెల్త్ బెనిఫిట్స్.. బొప్పాయి పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతుంది. దీంతో పాటు జీవక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది ముఖ్యంగా పిల్లల్లో కడుపులోని పురుగులని చంపుతుంది. దీంతో పాటు చాలా లాభాలు ఉన్నాయి.

పీరియడ్ పెయిన్స్.. బొప్పాయిలో గర్భాశయంలోని వ్యర్థాలు, ట్యాక్సిన్స్‌ని బయటకు పంపే శక్తి ఉంది. ఇది రుతుస్రావం సమయంలో వ్యర్థాలను బయటకు పంపుతుంది. కడుపు నొప్పిని తగ్గిస్తుంది. గర్భం దాల్చాలనుకునే మహిళలు దీనికి దూరంగా ఉంటే చాలా మంచిది. దీనిని రోజుకి 30 మిల్లీగ్రాముల వరకూ తీసుకోవచ్చు. ఇందులో హార్మోన్ల అసమతుల్యతని కూడా హెల్ప్ చేస్తుంది.

బొప్పాయిలో విటమిన్ ఎతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. కాబట్టి, జ్యూస్‌ని తక్కువగా మోతాదులో ఉంటాయి. ముఖ్యంగా పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్, మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.





శరీర బరువు తగ్గడం.. పండ్లు బరువు తగ్గించేందుకు బొప్పాయి పండు హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఫైబర్ ఎక్కువగా ఉండడం చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం దూరమవుతుంది. ఇందులో విటమిన్ ఎ సహా పోషకాలు ఉంటాయి. దీంతో జీర్ణక్రియ పెరిగి చెడు కొలెస్ట్రాల్ కొవ్వుని తగ్గిస్తుంది. రోజూ ఉద యాన్నే బొప్పాయి తీసుకుంటే బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. చర్మ కాంతి చర్మాన్ని అందంగా మార్చడంలోనూ ఈ పండ్లు చాలా కీ రోల్ పోషిస్తాయి. ఇందులో విటమిన్ ఎ, పొటాషియలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఇది చర్మంలో మృతకణా లను దూరం చేసి ముఖానికి రక్త ప్రసరణ పెంచి డార్క్ కాంప్లెక్షన్ ని తగ్గించి మంచి రంగు వస్తుంది.

ఇమ్యూనిటీ.. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇమ్యూనిటీని పెంచుతాయి. దీంతో చాలా వరకూ సీజనల్ సమస్యలు, జ్వరం, జలుబు వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.

# మరో కొత్త హైవే.. ఈ రూట్‌లోనే రెండు లైన్లుగా...

సిగరమాన్ మెట్ట నుంచి వాహనాలు ఒకవైపు ప్యాపిలికి, మరోవైపు డోన్‌కు వెళ్తాయి. అయితే ఈ రోడ్డును ప్యాపిలి నుంచి బనగానపల్లి వరకు నిర్మించి, టంగుటూరు మీదుగా మహనంది మండలం గాజులపల్లె వద్ద అమరావతి రోడ్డులో కలిపే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ రోడ్డుకు సంబంధించి ఉన్నత అధికారులు ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నారని ఆర్అండ్‌బీ ఏఈ హుసేని తెలిపారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే దాదాపు 20 గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరతాయని.. అలాగే అమరావతి రోడ్డుకు కూడా కనెక్టివిటీ పెరుగుతుందంటున్నారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి మ్యాప్, డీపీఆర్ తయారు చేసి పనులు ప్రారంభం చాలని భావిస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్: రాయలసీమలో రోడ్ల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. బనగానపల్లి–ప్యాపిలి మధ్య 52 కిలోమీటర్ల మేర రోడ్డును రెండు వరుసలుగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ పనులు చేపట్టనున్నారు. డ్రోన్ సర్వే ద్వారా మ్యాప్ తయారీ జరుగుతోంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే 20 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. అంతేకాకుండా అమరావతికి కనెక్టివిటీ కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమలో రోడ్లపై ఫోకస్ పెట్టింది. నేషనల్ హైవేలతో పాటుగా, స్టేట్ హైవేలను విస్తరిస్తున్నారు.. కేంద్రం సాయంతో కొన్ని ప్రాజెక్టుల్ని, పీపీపీ (ప్రైవేట్ ప్రభుత్వ భాగస్వామ్యంలో) విధానంలో కొన్ని రోడ్లను డెవలప్ చేస్తున్నారు. ఈ క్రమంలో బనగానపల్లి–ప్యాపిలి మధ్య రోడ్డును రెండు వరుసలుగా మార్చనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ రోడ్డు పనులు చేపట్టనున్నారు. మొత్తం 52 కి.మీ మేర రోడ్డును విస్తరిస్తారు.. ఈ మేరకు డ్రోన్ సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు ఒకే వరుసలో ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

బనగానపల్లి నుంచి ప్యాపిలికి ఆర్టీసీ బస్సులో వెళ్లడానికి రెండు గంటలు పడుతోంది. ఈ రోడ్డు సరిగా లేకపోవడం, ఆర్డినరీ బస్సులు మాత్రమే ఉండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బనగానపల్లి నుంచి గార్లదిన్నె వరకు సిమెంట్ లారీలు ఎక్కువగా తిరుగుతున్నాయి.. ఈ క్రమంలో రోడ్డు ఇరుకుగా ఉండటంతో దద్దణాల చెరువు దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి. బనగానపల్లి–ప్యాపిలి మార్గంలో దాదాపు 20 గ్రామాలు ఉన్నాయి. వాటిలో పాతపాడు, చిన్నరాజుపాలెం, యాగంటిపల్లె, పసుపుల, జలదుర్గం ముఖ్యమైనవి.

సిగరమాన్ మెట్ట నుంచి వాహనాలు ఒకవైపు ప్యాపిలికి, మరోవైపు డోన్‌కు వెళ్తాయి. అయితే ఈ రోడ్డును ప్యాపిలి నుంచి బనగానపల్లి వరకు నిర్మించి, టంగుటూరు మీదుగా మహనంది మండలం గాజులపల్లె వద్ద అమరావతి రోడ్డులో కలిపే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ రోడ్డుకు సంబంధించి ఉన్నత అధికారులు ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నారని ఆర్అండ్‌బీ ఏఈ హుసేని తెలిపారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే దాదాపు 20 గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరతాయని.. అలాగే అమరావతి రోడ్డుకు కూడా కనెక్టివిటీ పెరుగుతుందంటున్నారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి మ్యాప్, డీపీఆర్ తయారు చేసి పనులు ప్రారంభిం చాలని భావిస్తున్నారు. ఇటు రాయలసీమ జిల్లాల నుంచి అమరావతికి కనెక్టివిటీని పెంచే పనిలో ఉంది కూటమి ప్రభుత్వం. అందుకే రాయలసీమలోని ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టారు. వీలైనంత త్వరగా ఆ పనుల్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు.

# కారు డోరు తీయబోతే అడ్డుకున్న మాజీ మంత్రి..



పల్నాడు: మాజీ మంత్రి విడదల రజిని పల్నాడు జిల్లా పర్యటనలో ఉద్రిక్తతలు తలెత్తాయి. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం మానుకొండవారి పాలెంలో ఓ కుటుంబాన్ని పరామర్శించేందుకు విడదల రజిని వెళ్లారు. అయితే ఈ సమయంలో విడదల రజిని ప్రధాన అనుచరుడైన శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. కారులో ఉన్న శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా మాజీ మంత్రి విడదల రజిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, మాజీ మంత్రి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వీడియో వైరల్ అవుతోంది.

మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజినికి, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. కారు వద్ద తోసుకునే వరకూ వ్యవహారం వెళ్లింది. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం మానుకొండవారి పాలెంలో ఈ ఘటన చోటుచేసుకుంది, మానుకొండవారి పాలెం గ్రామంలో ఓ కుటుంబాన్ని పరామర్శించేందుకు విడదల రజిని వచ్చారు. అయితే విడదల రజినితో పాటుగా ఆమె ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ కూడా కారులో మానుకొండవారి పాలెం వచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే నాదెండ్ల పోలీసులు విడదల రజిని అనుచరుణ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా.. ఆమె అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో విడదల రజినికి పోలీసులకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగాయి.

శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా.. ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలంటూ విడదల రజిని పోలీసులను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పోలీసులు బలవంతంగా కారులోని శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. మాజీ మంత్రి అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమకు సహకరించాలని పోలీసులు చెప్తున్నప్పటికీ.. విడదల రజిని అడ్డుగా రావటంతో, పోలీసులు కాస్త దూకుడుగా వ్యవహరించారు. దీంతో మాజీ మంత్రి మండిపడ్డారు. తాను మాజీ మంత్రినని చెప్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే తమను డ్యూటీ చేయాలని, అడ్డుకుంటే విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు చేస్తామని.. స్థానిక సీఐ సుబ్బారాయుడు విడదల రజినికి తెలిపారు. పోలీసులు శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించడం.. విడదల రజిని అడ్డుకోవటానికి యత్నించటంతో మానుకొండవారి పాలెంలో కాసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

**బెదిరింపుల కేసులో విడదల రజని మరిది అరెస్ట్**

మరోవైపు వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టోన్ క్రషర్స్ యజమానులను బెదిరించారని మాజీ మంత్రి విడదల రజినిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో విడదల రజిని మరిది గోపీని ఇటీవల పోలీసులు అరెస్ట్ కూడా చేశారు. విజిలెన్స్ తనిఖీల పేరుతో తనను బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేశారని యడ్లపాడులోని లక్ష్మీబాలాజి స్టోన్ క్రషర్స్ యజమాని అయిన నల్లపనేని చలపతిరావు ఫిర్యాదు చేశారు. చలపతిరావు ఫిర్యాదుఆధారంగా ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి విడదల రజిని, విడదల రజిని మరిది గోపి, విడదల రజిని పీఏ రామకృష్ణ, అప్పటి విజిలెన్స్ అధికారి జాషువాలపై కేసు నమోదైంది. అయితే ఈ కేసులో 41ఏ కింద విడదల రజినికీ నోటీసులు అందించి.. ఆ తర్వాత విచారించాలని ఏపీ హైకోర్టు ఇటీవల పోలీసులను ఆదేశించింది. విచారణకు సహకరించాలని విడదల రజినికి హైకోర్టు సూచించింది.

# రైల్వేలో జనరల్ బోగీకి త్రీస్టార్ హోటల్ రేంజ్ ఏసీ సౌకర్యాలు..

గుంటూరు: రైల్వే ట్రాక్‌ల నిర్వహణ సిబ్బంది కోసం దక్షిణ మధ్య రైల్వే సరికొత్త ఆలోచన చేసింది. గుంటూరులో త్రీస్టార్ హోటల్ తరహా వసతులతో జనరల్ బోగీలను రూపొందిస్తోంది. ఇందులో సిబ్బందికి విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, ఏసీ గదులు, వంటగది, స్నానపు గదులు వంటి సౌకర్యాలు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో సిబ్బందిని ఈ బోగీల ద్వారా ట్రాక్‌ల వద్దకు తరలించి మరమ్మతులు చేయిస్తారు. ఇప్పటికే 22 ఆధునిక కోచ్‌లను తయారు చేశామని అధికారులు తెలిపారు.

మన దేశంలో నిత్యం వేలాదిమంది జనాలు నిత్యం రైళ్లో ప్రయాణిస్తుంటారు.. కోట్లాదిమందిని మన రైళ్లు వారి గమ్య స్థానాలకు చేరుస్తాయి. మరి ఆ రైళ్లు నడవాలంటే ట్రాక్ చాలా కీలకం.. ట్రాక్ మ్యాన్‌లు, టెక్నీషియన్‌లు, సెక్షన్ ఇంజినీర్లు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. ఏదైనా ప్రమాదం జరిగినా, ట్రాక్‌ల విషయంలో సమస్యల వచ్చినా.. ఇతర అత్యవసర సమయాల్లో వీరి పాత్ర చాలా కీలకం. అయితే ఇలా మన కోసం కష్టపడే రైల్వే ఉద్యోగులు, ఇతర సిబ్బంది కోసం అధికారులు సరికొత్త ఆలోచన చేశారు. ఇకపై వీరు విధుల్లో ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి జనరల్ బోగీలను తయారు చేస్తున్నారు.




గుంటూరులో రైల్వేశాఖ ఈ జనరల్ బోగీలను త్రీస్టార్ హోటల్ వసతులతో అత్యాధునికంగా తయారు చేస్తోంది. ట్రాక్ పరిరక్షణ సిబ్బంది కోసం వీటిని ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా ఇలాంటి బోగీలను గుంటూరులో తయారు చేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని డివిజన్లకు ఈ క్యాంపింగ్ కోచ్‌లను సరఫరా చేస్తారు. దీని కోసం నల్లపాడులో శాటిలైట్ ట్రాక్ మిషన్ షెడ్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోగీలను సీనియర్ సెక్షన్ ఇంజినీర్, సీనియర్ టెక్నీషియన్, టెక్నీషియన్, కలాసీలకు కేటాయిస్తారు. గతంలో వీరికి సాధారణ బోగీలు ఇచ్చేవారు. ఇప్పుడు వారి కోసం సోఫాలు, డైనింగ్ హాలుతో కూడిన పడక గదులు, వంట గది, స్నానపు గదులు వంటి అన్ని సౌకర్యాలతో బోగీలను తయారు చేస్తున్నారు. చాలా తక్కువ ఖర్చుతోనే ఈ బోగీలను సిద్ధం చేస్తున్నారు.

ఒకవేళ రైల్వే ట్రాక్‌లో ఎక్కడైనా సమస్య వస్తే.. వెంటనే ఈ జనరల్ కోచ్‌లలో సిబ్బందిని అక్కడికి తరలిస్తారు. ప్రత్యేక ఇంజిన్‌తో వారిని తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తారు. ఈ క్యాంపింగ్ కోచ్‌లను దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని డివిజన్లకు పంపుతున్నామని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కృష్ణ అంటున్నారు. ఇప్పటికి 22 ఆధునిక కోచ్‌లను తయారు చేశామన్నారు. ప్రతి రోజూ ట్రాక్ మరమ్మతుల పనుల్లో బిజీగా ఉండే రైల్వే ఉద్యోగులు, సిబ్బంది కోసం అధికారులు సరికొత్త ఐడియా అదిరిపోయింది. ప్రజల కోసం కష్టపడుతున్న వాళ్లకు ఆమాత్రం సౌకర్యాలు ఉండాలి కదా అంటున్నారు.

# టీటీడీ ఉద్యోగులకు పూర్తిగా ఉచితం

తిరుమల: తిరుమలలో టీటీడీ ఉద్యోగులకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులకు హెల్మెట్లు అందజేశారు. తిరుమల నుండి తిరుపతికి వచ్చే టీటీడీ ఉద్యోగులకు ప్రయాణ సమయంలో భద్రత కల్పించడంలో భాగంగా హెల్మెట్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గుంటూరుకు చెందిన జలాది రఘురామ్, ఢిల్లీకి చెందిన కేసీఎన్ హెల్మెట్ల తయారీ సంస్థ అధినేత నవీన్‌లు ఉద్యోగులకు హెల్మెట్లు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు.



ఇందులో భాగంగా మొదటి విడతగా సుమారు రూ.5 లక్షలు విలువైన 555 హెల్మెట్లు విరాళంగా ఇచ్చారని చెప్పారు. 15 రోజుల్లో మరో 500 హెల్మెట్లు విరాళంగా ఇస్తారని చెప్పారు. వీటిని పరిశీలించి బాగున్నాయని తెలిపితే మరో ఐదు వేల హెల్మెట్లు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు. హెల్మెట్లు అందజేసినందుకు దాతలకు, టీటీడీకి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

**తిరుమలలో శ్రీ నృసింహ జయంతి**

తిరుమల శ్రీవారి ఆలయంలో మే 11న నృసింహ జయంతి జరగనుంది. ప్రతి ఏటా వైశాఖ మాసం స్వాతి నక్షత్రంలో నృసింహ జయంతిని నిర్వహిస్తారు. శ్రీ యోగ నరసింహస్వామివారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం చేస్తారు. శ్రీవారి ఆలయ మొదటి ప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యం వైపున గల మండపంలో పడమరగా శ్రీ యోగ నరసింహస్వామివారి ఉప ఆలయం ఉంది. శ్రీ యోగ నరసింహస్వామివారి విగ్రహాన్ని శాస్త్ర ప్రకారం రూపొందించారు. ఇక్కడ స్వామివారు యోగముద్రలో ఉంటారు. స్వామివారికి నాలుగు చేతులుంటాయి. పైభాగంలో ఉన్న చేతుల్లో శంఖుచక్రాలు కనిపిస్తాయి. కింది రెండు చేతులు ధ్యాననిష్టను సూచిస్తాయి. క్రీ.శ 1330 నుంచి క్రీ.శ 1360 మధ్య కాలంలో నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీ రామానుజాచార్యుల వారు శ్రీ యోగ నరసింహస్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.


మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 295వ జయంతి ఉత్సవాలను మే 10, 11వ తేదీల్లో తిరుపతి, తరిగొండలో వైభవంగా నిర్వహించనున్నారు. మే 10, 11వ తేదీల్లో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు సాహితి సదస్సు నిర్వహించ నున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తి సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. మే 11వ తేది ఉదయం 9 గంటలకు తిరుపతి ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు. మే 11వ తేది తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, ఆలయ ప్రాంగణం లో శ్రీ తరిగొండ వెంగమాంబకు పుష్పాంజలి, సాయం త్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో గోష్టి గానం, హరికథ నిర్వహిస్తారు.

పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచా ర్యులవారి 617వ జయంతి ఉత్సవాలు మే 12 నుండి 18వ తేదీ వరకు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాక లోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుపతిలోని అన్నమాచార్య కళామంది రంలో జరగనున్నాయి. ఇందులో భాగంగా మే 12వ తేదీన తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం 10.30 గంటలకు శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు. మే 12 నుండి 14వ తేదీ వరకు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద భక్తి సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో మే 13 నుండి 17వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు సాహితీ సదస్సులు నిర్వహిస్తారు. మే 12 నుండి 18వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రముఖ కళాకారులతో సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు పండగే..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పనిచేసే మహిళా పోలీసులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ లేదా హోం శాఖలో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మహిళా శిశు సంక్షేమ శాఖను ఎంచుకుంటే.. ఐసీపీఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతలు వారికి అప్పగిస్తారు. ఒకవేళ హోం శాఖను ఎంచుకుంటే, ఫిజికల్ టెస్ట్ ద్వారా పదోన్నతులు పొందే అవకాశం ఉంటుంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 13,912 మంది మహిళా పోలీసులు పనిచేస్తున్నారు. వీరికి శాఖను ఎంపిక చేసుకునే అవకాశం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా వారి నుంచి ఆప్షన్లు తీసుకునేందుకు సచివాలయాల శాఖ సిద్ధమవుతోంది. ఏ శాఖను ఎంచుకున్నా, ముందుగా పదోన్నతుల (ప్రమోషన్ల) విధానాన్ని ఖరారు చేయాల్సి ఉంది. హోం శాఖలో కొనసాగాలనుకునే వారికి ఫిజికల్ టెస్ట్ నిర్వహిస్తారు.. పరీక్షలో పాసైన వారిని ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో, మిగిలిన వారిని మినిస్టీరియల్ పోస్టుల్లో నియమిస్తారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో, మిగతా వారిని మినిస్టీరియల్ పోస్టుల్లో నియమించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖను ఎంచుకునే మహిళా పోలీసుల పదోన్నతుల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చింది. ఐసీడీఎస్ ప్రాజెక్టు క్లస్టర్ విధానాన్ని కొత్తగా ప్రతిపాదించారు. దీని ప్రకారం, మొదట క్లస్టర్ స్థాయిలో మహిళా పోలీసుగా తీసుకుంటారు.. ఆ తర్వాత మండల స్థాయిలో, ఆపై డివిజినల్ స్థాయిలో పదోన్నతులు ఉంటాయి. తొలుత క్లస్టర్ స్థాయిలో మహిళా పోలీసుగా తీసుకుని.. తర్వాత మండల స్థాయిలో, అనంతరం డివిజినల్ స్థాయిలో పదోన్నతులుండేలా నివేదిక రూపొందించారు అధికారులు. చివరిగా జిల్లా స్థాయి పోస్టును సృష్టించి, పదోన్నతి కల్పిస్తారు.. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖలో ఐసీపీఎస్ కింద శిశుగృహాలు, జువైనల్ హోమ్‌లు ఉంటాయి. మిషన్ శక్తి కింద బాల్య వివాహాలను అరికట్టడం, పనిచేసే ప్రదేశంలో పిల్లల సంరక్షణ కేంద్రాల పర్యవేక్షణ వంటి బాధ్యతలు ఉంటాయి.





# సిరిపురం జంక్షన్‌లో అనుమానాస్పద వ్యక్తి..!

విశాఖ: విశాఖపట్నంలో అనుమానాస్పద వ్యక్తి కలకలం రేపాడు. సిరిపురం జంక్షన్‌లో ఫోటోలు తీస్తూ కనిపించాడు. దీంతో స్థానికులు కంగారు పడిపోయారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. భారత్ పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పద వ్యక్తి తీరు కలకలం రేపింది.

ఆపరేషన్ సిందూర్ పరిణామాలతో భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శత్రు మూకల కుట్రలను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. ముందు జాగ్రత్తగా సరిహద్దు రాష్ట్రాల ప్రభుత్వం అలర్ట్ అయ్యాయి. విమానాశ్రయాలను సైతం మూసివేశారు. ఇక కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాలను ఇప్పటికే అప్రమత్తం చేసింది. విమానాశ్రయాల వద్ద తనిఖీలు ముమ్మురం చేశారు. దేవాలయాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం విమానాశ్రయం వద్ద అధికారులు అప్రమత్తమయ్యారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది వాహనాలను తనిఖీలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐఎస్ఎఫ్ సిబ్బంది పోలీసులు సమన్వయంతో భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రతి కదలికలను గమనిస్తున్నారు.

మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో సినిమా లెవల్లో సీన్..

ఈ క్రమంలోనే విశాఖపట్నంలో ఓ వ్యక్తి అనుమానాస్పద తీరు కలకలం రేపింది. విశాఖపట్నం సిరిపురం జంక్షన్ వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. సిరిపురం జంక్షన్ వద్ద ఫొటోలు తీస్తుండటాన్ని కొంతమంది గమనించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. విశాఖ పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతనెవరు, ఎక్కడి నుంచి వచ్చారు, ఎందుకు ఫోటోలు తీశారనేదీ తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

**పోర్టు గేటు ముట్టడికి ప్రయత్నం..**

మరోవైపు సమస్యల పరిష్కారం కోరుతూ విశాఖ పోర్టు గేటు ముట్టడికి శనివారం అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత ఉద్యోగ సంఘం ప్రయత్నించింది. నిర్వాసిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొంతమంది పోర్టు గేటు ముట్టడికి యత్నించారు. పెండింగ్‌లో ఉన్న రూ.27 లక్షల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వీటితో పాటుగా ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే కొంతమంది కార్మికులు పోర్టులోకి వెళ్లడానికి ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే పోర్టు యాజమాన్యం కార్మిక నేతలతో చర్చలు జరిపేందుకు సమావేశమైంది.

## తిరుపతివాసికి పాకిస్థాన్ నుంచి బెదిరింపులు..



పాకిస్థాన్ నుంచి తిరుపతికి చెందిన త్రిలోక్ కుమార్ అనే వ్యక్తికి బెదిరింపు కాల్ రావడంతో కలకలం రేగింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సింధూర్ ఆపరేషన్ జరుగుతుండగా ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. గాజుల వ్యాపారి అయిన త్రిలోక్‌ను బెదిరిస్తూ.. ఇంటిపై బాంబు వేస్తామని హెచ్చరించారు. వెంటనే స్పందించిన త్రిలోక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అసలు ఈ బెదిరింపులకు కారణం ఏమై ఉంటుందోనని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ మీద భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంటే.. ఏపీలోని తిరుపతికి చెందిన ఓ వ్యక్తికి పాకిస్థాన్ నుంచి బెదింపు ఫోన్ కాల్ రావడం చర్చనీయాంశమైంది. తిరుపతికి చెందిన త్రిలోక్ కుమార్‌కు పాకిస్థాన్ నుంచి బెదిరింపు ఫోన్ కాల్ వ్యవహారంపై పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల క్రితం పాకిస్థాన్ నుంచి వచ్చిన బెదిరింపు కాల్‌పై కేసు నమోదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. త్రిలోక్ నుంచి పోలీసులు ఫోను సంభాషణ సమాచారం సేకరించారు.. ఆయన్ను అడిగి వివరాలు తీసుకున్నారు.. తాజాగా కేసు నమోదు చేశారు.

త్రిలోక్ కుమార్ తిరుపతిలో గాజుల వ్యాపారం చేస్తుంటారు. బుధవారం ఉదయం బైక్‌పై తిరుమలకు వెళ్తుండగా.. పాకిస్థాన్‌కు చెందిన అధికారిని మాట్లాడుతున్నానంటూ తిరుపతికి చెందిన పగడాల త్రిలోక్ కుమార్‌కు బుధవారం కాల్ వచ్చింది. పాకిస్థాన్ కోడ్ ౦92తో 3292527504 నంబరు నుంచి వాట్సాప్ కాల్ చేశారు. హిందీలో మాట్లాడిన అవతలి వ్యక్తి.. త్రిలోక్ కుమార్ కుటుంబ సభ్యుల పేర్లు మొత్తం చెప్పాడు. 'మీరు ఏం చేస్తున్నారో మాకు తెలుసు. జాగ్రత్తగా ఉండండి. లేకుంటే మీ ఇంటిపై బాంబు వేసి పేల్చేస్తాం' అని త్రిలోక్ కుమార్‌ను హెచ్చరించారు.

పాకిస్థాన్ నుంచి కాల్ రావడంతో త్రిలోక్ కుమార్ అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. త్రిలోక్ దగ్గర నుంచి సమాచారం సేకరించిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే పాకిస్థాన్ నుంచి కాల్ చేస్తున్నామని చెప్పినా తాను భయపడలేదని.. అతడికి హిందీలో ధీటుగా సమాధానమిచ్చానని త్రిలోక్ చెబుతున్నారు. ఇండియా ఎవరికీ భయపడదంటూ గర్వంగా చెప్పారు. త్రిలోక్ తిరుపతికి చెందిన జనసేనపార్టీ కార్యకర్త అని చెబుతున్నారు.

పాకిస్థాన్‌పై పోరాడుతున్న భారత సైన్యం సంక్షేమం కోసం తిరుపతికి చెందిన వ్యక్తి తన వంతుగా విరాళం అందించారు. నగరానికి చెందిన జ్యోతికృష్ణ తన వంతుగా రూ.5 లక్షల విరాళాన్ని అందించారు. తిరుపతిలోని ఎన్‌సీసీ గ్రూప్ క్వార్టర్స్ గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దాహియాకు విరాళం చెక్కును అందజేశారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తన వంతుగా తన వ్యాపారాల ద్వారా కష్టపడి సంపాదించిన సొమ్మును విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

# ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్..

తెలంగాణ: భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో కేంద్రం అప్రమత్తమై అన్ని రాష్ట్రాలను అలర్ట్ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ ప్రజల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ.. అవసరమైన సహాయం చేసేందుకు సిద్ధమైంది.

భారత్-పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలకు హైఅలర్ట్ ప్రకటించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. సరిహద్దు రాష్ట్రాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. సరిహద్దుల్లోని ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ నివాసితులకు ఎప్పటికప్పుడు సహాయం, సమాచారం, అవసరమైన సేవలు అందించడమే ఈ కంట్రోల్ రూమ్ ముఖ్య ఉద్దేశం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలూ నిరంతరాయంగా పనిచేస్తుంది.

ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం ఈ కంట్రోల్ రూమ్ సంప్రదింపు



నెంబర్లను విడుదల చేసింది. సహాయం కోసం ల్యాండ్‌లైన్ నెంబర్: 011-23380556, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్ వందన మొబైల్ నెంబర్: 9871999044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు హైదర్ అలీ నఖ్వీ మొబైల్ నెంబర్: 9971387500, లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ మొబైల్ నెంబర్: 9643723157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్. చక్రవర్తి మొబైల్ నెంబర్: 9949351270 లను సంప్రదించవచ్చునని సూచించారు.

ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఏపీ భవన్‌లోని కంట్రోల్ రూమ్ సంప్రదింపు నెంబర్లు: 011-23387089, 98719 99430, 98719 99053 ఇచ్చింది. అదనపు సమాచారం ,సహాయం కోసం డిప్యూటీ కమిషనర్ మొబైల్ నెంబర్: 98719 90081, లైజన్ ఆఫీసర్ మొబైల్ నెంబర్: 9818395787 కూడా అందుబాటులో ఉంచారు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రజల భద్రత, అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ చర్యలు తీసుకున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్య కార్యదర్శులు, పరిపాలనాధికారులకు లేఖ ద్వారా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు జాగ్రత్తలు సమర్థవంతంగా చేపట్టేందుకు వీలుగా సివిల్ డిఫెన్స్ చట్టంలోని అత్యవసర అధికారాలను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇక ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ మధ్యాహ్నం 12.30 గంటలకు సమీక్ష నిర్వహించారు. సరిహద్దుల్లో భద్రత, పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

సహాయం కోసం ల్యాండ్‌లైన్ నెంబర్: 011-23380556, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్ వందన మొబైల్ నెంబర్: 9871999044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు హైదర్ అలీ నఖ్వీ మొబైల్ నెంబర్: 9971387500, లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ మొబైల్ నెంబర్: 9643723157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్. చక్రవర్తి మొబైల్ నెంబర్: 9949351270 లను సంప్రదించవచ్చునని సూచించారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఏపీ భవన్‌లోని కంట్రోల్ రూమ్ సంప్రదింపు నెంబర్లు: 011-23387089, 98719 99430, 98719 99053 ఇచ్చింది. అదనపు సమాచారం ,సహాయం కోసం డిప్యూటీ కమిషనర్ మొబైల్ నెంబర్: 98719 90081, లైజన్ ఆఫీసర్ మొబైల్ నెంబర్: 9818395787 కూడా అందుబాటులో ఉంచారు.

## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు

తెలంగాణ: ఇండియా-పాక్ ఉద్రిక్తతల వేళ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదని అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదని.. వారిని చంపుతున్న పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో అందరూ సైన్యానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. అయితే, భారత సైన్యం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ప్రతీకారంగా భారత దళాలు పాకిస్తాన్‌లోని సైనిక స్థావరంతో పాటు ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌ను ధ్వంసం చేశాయి. పాక్ దాడులపై సైన్యం ఇవాళ ఉదయం మీడియా సమావేశం నిర్వహించింది.

కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాక్ సరిహద్దు ప్రాంతాలతో పాటు భారత వైమానిక, సైనిక



స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు. శ్రీనగర్, అవంతిపోర, పఠాన్‌కోట్ వైమానిక స్థావరాలపై జరిగిన దాడులను తిప్పికొట్టామని ఆమె స్పష్టం చేశారు. పాక్ యుద్ధ విమానాలు అనేకసార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని.. 24 చోట్ల ఫైటర్ జెట్‌లతో దాడికి ప్రయత్నించాయని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. పాక్‌పై బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉపయోగించినట్లు తెలిపారు. ఇలా పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం, సైన్యం చర్యలకు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నేషన్ ఫస్ట్ నినాదంతో సైన్యానికి అండగా నిలుస్తున్నాయి. తాజాగా.. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ తీరుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. పాక్ మాటిమాటికి మజాక్ చేస్తుందని.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదన్నారు. ఈ భూమ్మీదకు వచ్చాక.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలన్నారు.

'అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి.' అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యనించారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు. మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

## బస్టాండ్లలో ఇదేం పని రా బాబు..

ఆదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అసిఫాబాద్ కేంద్రంలోని బస్టాండ్ దొంగతనాలకు ప్రధాన అడ్డాగా మారింది. రద్దీ సమయంలో ప్రయాణికులు బస్సుల్లో ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు తమ సామగ్రిపై దృష్టి లేకుండా ఉండటం వల్ల, దొంగలు తమ పని చాలా సులువుగా ముగిస్తున్నారు. ముఖ్యంగా నగదు, బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్లు, పర్సులు చిటికెలో మాయం అవుతున్నాయి. బాధితులు తేరుకునేలోపే దొంగలు అక్కడి నుంచి కనుమరుగవుతున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణలోని బస్టాండ్లలో దొంగతనాలు సాధారణ విషయంగా మారుతున్నాయి. రద్దీగా ఉండే సమయాల్లో ప్రయాణికులు బస్సుల్లో ఎక్కుతున్నప్పుడు, దిగుతున్నప్పుడు దొంగలు తమ పనిని సులువుగా కానిస్తున్నారు. ప్రయాణికుల బ్యాగులు, నగలు, పర్సులు , మొబైల్ ఫోన్లు




క్షణాల్లో మాయమవుతు న్నాయి. బాధితులు తేరుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఆర్టీసీ సంస్థ ఇలాంటి ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొత్తగా వచ్చే ప్రయాణికులపై నిఘా ఉంచాల్సిన బస్టాండ్ ప్రాంతంలో సీసీ కెమెరాలు సరిగా లేకపోవడం ఆర్టీసీ వైఫల్యానికి కారణమవుతోంది. దీనివల్ల ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది.

జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఐదు ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి. గతంతో పోలిస్తే బస్సులు, ప్రయాణికుల సంఖ్య పెరగడంతో మరో ఐదు ప్లాట్‌ఫారమ్‌లను విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ బస్టాండ్ నుండి ప్రతిరోజు సుమారు 5-6 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి కీలకమైన బస్టాండ్‌లో పోలీసు శాఖ కేవలం ఒకే చోట రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. అవి కూడా పరిమిత ప్రాంతాన్ని మాత్రమే కవర్ చేస్తున్నాయి. గత నెలలో మహారాష్ట్ర నుండి ఆసిఫాబాద్‌కు ఒక బస్సులో వచ్చిన ప్రయాణికురాలి బ్యాగు నుండి నగలు దొంగతనానికి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇలాంటి దొంగతనాలు ఇక్కడ తరచుగా జరుగుతున్నాయి. మంచిర్యాల, హైదరాబాద్ మరియు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు కాగజ్‌నగర్ బస్టాండ్ నుండి ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఈ బస్టాండ్ మొత్తానికి కంట్రోలర్ గది వద్ద ఒకే ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. అది కూడా పనిచేయడం లేదు. దీనివల్ల దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం పోలీసులకు కష్టతరంగా మారుతోంది. ఇటీవల మంచిర్యాలకు చెందిన ఒక మహిళ బస్సు ఎక్కిన కొద్దిసేపటికే తన బ్యాగు దొంగతనానికి గురైంది. బ్యాగులో ఉన్న బంగారు ఆభరణాలు పోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మహారాష్ట్ర నుండి ఈ ప్రాంతానికి మంచి సంబంధాలు ఉండటంతో అనేక మంది ప్రయాణికులు ఇక్కడికి వస్తుంటారు. దొంగతనాలకు పాల్పడే కొందరు మహారాష్ట్రకు పారిపోతుండటంతో వారిని పట్టుకోవడం పోలీసులకు కష్టతరంగా మారుతోంది. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ, బస్టాండ్ లోపల జరిగే కార్యకలాపాలపై పెద్దగా దృష్టి సారించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కూడా దొంగలు ఏదో ఒక సమయం లో ఇలాంటి పనులకు పాల్పడుతున్నారు. రాత్రి అయిందంటే చాలు ఇంకా రెచ్చిపోతున్నారు. ప్రయాణికులు రాత్రి వేళలో అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు సూచిస్తున్నారు.

## లంచం డబ్బును టీషర్ట్‌లో చుట్టి బయట పడేసిన అధికారి

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల ఈఈ అమరేందర్‌రెడ్డి రూ.75 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అధికారులు వస్తున్నారని తెలుసుకుని డబ్బును కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఇంటి బయటకు విసిరేశాడు. ఆ తర్వాత అమాయకుడిలా నటించాడు. అయితే సీసీటీవీ ఫుటేజీతో అతని బండారం బయట పడింది. ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా పనులు జరగడం లేదనే భావన చాలా మందిలో ఉంది. నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు ఉన్నప్పటికీ.. కొందరు అవినీతికి పాల్పడటం వల్ల వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది. తాజాగా... రాజన్న సిరిసిల్ల నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లంచం తీసుకొని అతి తెలివి ప్రదర్శించాడు. లంచం తీసుకొని తప్పించుకునే ప్రయత్నం చేసినా.. అది బెడిసికొట్టింది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండకు చెందిన ఒక కాంట్రాక్టర్ సిరిసిల్ల జిల్లాలో రూ.8 కోట్ల చెక్‌డ్యామ్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాడు. అయితే పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం అమరేందర్‌రెడ్డి లంచం అడిగాడు. గతంలోనే రూ.4 లక్షలు లంచం తీసుకున్న ఈఈ.. మిగిలిన రూ.50 లక్షల బిల్లు కోసం మరో రూ.75 వేలు డిమాండ్ చేశాడు.

అయితే, కథ ఇక్కడే ఊహించని మలుపు తిరిగింది. లంచం విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు అతడ్ని పట్టుకునేం దుకు ఇంటికి వెళ్లారు. ఏసీబీ అధికారులు తన ఇంటికి వస్తున్నారని ముందే పసిగట్టిన అమరేం దర్‌రెడ్డి లంచం డబ్బును దాచే ప్రయత్నం చేశాడు. అతి తెలివి ఆలోచనతో ఆ డబ్బును తన చిన్న కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఎవరికీ కనిపించకుండా ఇంటి వెనుక వైపు విసిరివేశాడు. ఆ తర్వాత అమాయకంగా ఏమీ ఎరగనట్టు నటించాడు. కానీ ఆ విషయాన్ని పసిగట్టిన ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాల్లో లంచం తీసుకున్న దృశ్యాలు రికార్డ య్యాయి. అమరేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు కరీంనగర్ అనిశా కోర్టులో హాజరుపరచారు. కోర్టు అతడికి రిమాండ్ విధించింది. ఈ ఘటన అవినీతిపరులు ఎంత తెలివిగా తప్పించుకోవాలని ప్రయత్నించినా.. చట్టం తన పని తాను చేస్తుందని మరోసారి నిరూపించి ంది. ఇటీవల ఓ పోలీస్ అధికారి కూడా అతి తెలివిగా లంచం డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశాడు. శామీర్‌పేట ఎస్సై ఎం.పరశురాం రూ.2.22 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యాపారిని తప్పుడు కేసుతో బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడు. టేబుల్ పక్కనున్న చెత్త డబ్బాలో డబ్బు వేయమని చెప్పగా.. బాధితుడు వెళ్లగానే లెక్కిస్తుండగా పట్టుబడ్డాడు. లంచం సొత్తు స్వాధీనం చేసుకుని ఎస్సైని రిమాండ్‌కు తరలిం చారు. ఈ ఘటన పోలీసు శాఖలోని కొందరి అవినీతిని మరోసారి బయటపెట్టింది.

## 'కశ్మీర్‌లో చిక్కుకుపోయాం.. మమ్మల్ని కాపాడండి..'

తెలంగాణ: భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో శ్రీనగర్ ఎన్ఐటీలో చదువుతున్న తెలుగు విద్యార్థులు భయంతో వణికిపోతున్నారు. తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు. వారి రిక్వెస్ట్ మేరకు బండి సంజయ్ 23 మంది విద్యార్థులను ఢిల్లీకి తరలించారు. కాగా, ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సాయం కోసం కాల్ చేయాలని అధికారులు సూచించారు. కశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రదాడి జరిగిన తర్వాత.. భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి సంగతి తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ భారతీయ పౌరులు, సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యక్ష దాడులకు పాల్పడుతోంది. అయితే.. భారత సైన్యం పాకిస్తాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతూ వారికి దీటుగా బదులిస్తోంది. ఈ పరిణామాల వల్ల గత రెండు రోజులుగా ఇరు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో శ్రీనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో చాలా మంది తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల శబ్దాలు వినిపిస్తుండటంతో భయాందోళనకు గురైన విద్యార్థులు, తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు లేఖ రాశారు. వెంటనే స్పందించిన మంత్రి.. సంబంధిత జిల్లా కలెక్టర్, విశ్వవిద్యాలయ డీన్‌తో మాట్లాడి విద్యార్థులను సురక్షితంగా తరలించాలని ఆదేశించారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి ఢిల్లీకి తరలించారు. అక్కడి నుండి వారు తమ స్వస్థలాలకు చేరుకోనున్నారు.



మరోవైపు.. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. సరిహద్దుల్లో చిక్కుకున్న తెలంగాణ ప్రజలకు సహాయం అందించడం దీని ముఖ్య ఉద్దేశం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 30 అత్యవసర కాల్‌లు వచ్చాయి. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా 8 మందిని సురక్షితంగా రక్షించారు. సరిహద్దు రాష్ట్రాల్లో ఎవరైనా చిక్కుకుంటే ఈ లింకులో ఉన్న నెంబర్లకు కాల్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఎవరూ అందోళన చెందాల్సిన పనిలేదని.. అందర్నీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని భరోసా ఇస్తున్నారు.

## ఫాస్టాగ్ లేకున్నా టోల్..

వాహనం టోల్ ప్లాజా వద్ద పూర్తిగా ఆగకుండానే.. అత్యాధునిక శాటిలైట్ టెక్నాలజీ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతా నుండి లేదా అనుసంధానించబడిన ఇతర చెల్లింపు విధానాల ద్వారా టోల్ రుసుము ఆటోమేటిగ్‌గా వసూలు అవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపైని కొన్ని టోల్ ప్లాజాల వద్ద ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది.

ఒకప్పుడు టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపుతో ఎంతో సమయం వృథా అయ్యేది. ఈ సమస్యకు పరిష్కారంగా 2019 డిసెంబర్ 15న కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ విధానాన్ని ప్రవేశపె ట్టింది. అయితే.. తాజాగా టోల్ వసూలును మరింత సులభతరం చేస్తూ.. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో ఫాస్టాగ్ లేకున్నా.. వాహనం ఆగకుండానే టోల్ వసూలవుతుం ది.ఒకప్పుడు హైవే టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపు ప్రక్రియతో సమయం వృథా అయ్యేది. దీనివల్ల ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలిగేది. పండుగలు, ఇతర రద్దీ సమయాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. టోల్ చెల్లింపు ప్రక్రియ కోసం హైవేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఈ సమస్యను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం 2019 డిసెంబర్ 15న ఫాస్టాగ్ విధానాన్ని తప్పనిసరి చేసింది. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (%=ఖీ×ణ%) టెక్నాలజీతో పనిచేసే ఫాస్టాగ్‌ల ద్వారా టోల్ ప్లాజాల వద్దకు వాహనం రాగానే.. ఆటోమేటిక్‌గా టోల్ రుసుము చెల్లించడం సాధ్యమైంది. ఇది కొంతమేరకు ట్రాఫిక్ రద్దీని తగ్గించినప్పటికీ, కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు లేదా తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వంటి కారణాల వల్ల వాహనాలు ఆగాల్సి వచ్చేది.



తాజాగా అందుబాటులోకి వచ్చిన శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానం ఈ సమస్యలకు మరింత మెరుగైన పరిష్కారాన్ని అందిస్తోంది. ఈ విధానంలో వాహనం టోల్ ప్లాజా వద్ద పూర్తిగా ఆగకుండానే.. అత్యాధునిక శాటిలైట్ టెక్నాలజీ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతా నుండి లేదా అనుసంధానించబడిన ఇతర చెల్లింపు విధానాల ద్వారా టోల్ రుసుము ఆటోమేటిగ్‌గా వసూలు అవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపైని కొన్ని టోల్ ప్లాజాల వద్ద ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది. ఇది టోల్ గేట్ల వద్ద వాహనాల ఆగాల్సిన అవసరాన్ని పూర్తిగా తగ్గిస్తుంది. తద్వారా ట్రాఫిక్ రద్దీ లేకుండా వాహనదారులు సాఫీగా వెళ్లే ఛాన్సు దొరికింది. వాహనదారుల సమయాన్ని సైతం ఆదా చేస్తుంది. ఇక జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు వారు ప్రయాణించిన దూరం మేరకే టోల్ చెల్లించేలా జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నూతన విధానం అమలులోకి వస్తే.. టోల్ ప్లాజాల వద్ద ప్రస్తుతం ఉన్న ఫిక్స్‌డ్ ఛార్జీల విధానానికి స్వస్తి పలకవచ్చు. గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను పరీక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ట్రయల్ రన్ నిర్వహించే యోచనలో ఉంది. ఈ ట్రయల్ రన్ విజయవంతమైతే.. దేశంలోని ఇతర జాతీయ రహదారులపై కూడా ఈ విధానాన్ని అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుంది.

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకి చెందిన ఒక అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. త్వరలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కూడా ఈ జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థ ట్రయల్ రన్ నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ జీపీఎస్ ఆధారిత విధానం ద్వారా వాహనం ఏ మార్గంలో ఎంత దూరం ప్రయాణించిందో జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా తెలుసుకోవచ్చు. దీని ఆధారంగా.. వాహనదారుల బ్యాంకు ఖాతాల నుండి నేరుగా టోల్ రుసుమును వసూలు చేస్తారు.

## ఆపరేషన్ కగార్‌కు బ్రేక్.. వేలాది జవాన్లు వెనక్కి..!

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ఈ నిర్ణయం తీసుకుంది. మావోయిస్టుల కంచుకోటగా భావిస్తున్న కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్న బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. తెలంగాణ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా మోహరించిన కోబ్రా ప్రత్యేక దళాల జవాన్లు వెంటనే తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు అందాయి. దీంతో ములుగు జిల్లాలోని సున్నితమైన ప్రాంతాల నుంచి బలగాలు ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనడానికి హుటాహుటిన బయలుదేరుతున్నాయి.

## రాష్ట్రంలో మూడ్రోజుల పాటు వర్షాలు

తెలంగాణ: రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు తగ్గుతాయన్నారు. నేడు ఉరుములు, మెరుపులతో గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఎండల తీవ్రత రోజురోజుకూ ఎక్కువైపోతుంది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మండుతున్న ఎండలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 11 గంటల తర్వాత కాలు బయట పెట్టేందుకు జంకుతున్నారు. చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాలకు మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం దక్షిణ తెలంగాణ ప్రాంతం నుంచి రాయలసీమ, తమిళ నాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందన్నారు. ఇది సముద్ర మట్టం నుండి సుమారు 0.9 కిలో మీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంత జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కూడా కురిసే ఛాన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు.

# థగ్ లైఫ్ ఈవెంట్ వాయిదా..



థగ్ లైఫ్ మూవీ ప్రమోషన్స్‌ను కమల్ హాసన్ భుజానికి ఎత్తుకున్నాడు. కమల్ హాసన్‌తో పాటుగా శింబు కూడా ఎక్కువగా ప్రమోషన్స్ చేస్తున్నాడు. రీసెంట్‌గానే కమల్ హాసన్ తెలుగులోని కొన్ని యూట్యూబ్ చానెళ్లు, మీడియాతో ముచ్చటించాడు. అయితే తాజాగా థగ్ లైఫ్ ఆడియో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టుగా కమల్ హాసన్ తెలిపాడు.ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు చెప్పుకొచ్చాడు. మళ్లీ తదుపరి తేదీని ప్రకటిస్తామని అన్నాడు.

కమల్ హాసన్, మణిరత్నం కాంబోలో గతంలో నాయగన్ వంటి క్లాస్ హిట్ వచ్చింది. ఇక ఇన్నేళ్లకు మళ్లీ ఈ ఇద్దరూ కలిసి థగ్ లైఫ్ అంటూ రాబోతోన్నారు. జూన్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మూవీలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. శింబు మరో ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. ఇప్పటికే జింగుచా అనే పాటను విడుదల చేసి మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశాడు. ఇక థగ్ లైఫ్ ప్రమోషన్స్‌లో కమల్ హాసన్ ముందు నుంచీ ఫుల్ జోష్‌తో పాల్గొంటున్నాడు.

కమల్ హాసన్ నిర్మాణంలో థగ్ లైఫ్ రాబోతోంది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ కోసం తెలుగులోని కొన్ని చానెళ్లకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చాడు కమల్ హాసన్. అయితే ప్రస్తుతం దేశంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల గురించి తెలిసిందే. ఇండియా, పాక్ మధ్య ఎలాంటి భీకర వాతావరణం నెలకొందో చూస్తూనే ఉన్నారు. ఇలాంటి తరుణంలో తన థగ్ లైఫ్ ఆడియో కార్యక్రమం జరపడం సరి కాదని కమల్ హాసన్ భావించాడు.

ప్రస్తుతం మన కోసం మన సైనికులు పోరాడుతున్నారని, అలాంటి తరుణంలో మనం ఇక్కడ ఆడియో ఈవెంట్ అని సంబరాలు చేసుకోవడం కరెక్ట్ కాదని అన్నాడు. 16వ తేదీన జరగాల్సిన ఈ ఈవెంట్‌ను పోస్ట్ పోన్ చేస్తున్నాను. ఇక త్వరలోనే కొత్త డేట్‌ను ప్రకటిస్తాం.. మళ్లీ పరిస్థితులు చక్కబడిన తరువాత ఈ ఈవెంట్‌ను చేసుకుందాం అని కమల్ హాసన్ ట్వీట్ వేశాడు.

# ప్రభాస్, ఎన్టీఆర్ ఫ్యాన్ వార్..



సోషల్ మీడియాలో అభిమానుల మధ్య జరుగుతున్న ఫ్యాన్ వార్స్ శృతి మించుతున్నాయి. హీరోల వ్యక్తిగత జీవితాలను కించపరిచేలా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారు.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. లేటెస్టుగా ప్రభాస్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య జరుగుతున్న సోషల్ మీడియా వార్స్ ఇప్పుడు దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్నాయి. 'మహమ్మద్ షరీబ్ రసూల్ ఖాన్' 'ప్రభుదాస్ పాల్' ట్యాగ్స్ తో ఒకరినొకరు విమర్శించుఇకుంటున్నారు. 'ఆపరేషన్ సిందూర్' జరుగుతున్న సమయంలో ఇలాంటి చవకబారు చర్యలు సరికాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో పాజిటివిటీ కంటే నెగెటివిటీ ఎక్కువగా కనిపిస్తోంది. ఒకరిపై ఒకరు ట్రోల్స్, విద్వేషాలు రెచ్చగొట్టుకోవడం ఎక్కువైపోయింది. ఒకప్పుడు థియేటర్ల దగ్గర గొడవలు పడి తలలు పగలగొట్టుకునే సినీ అభిమానులు.. ఇప్పుడు ఆన్ లైన్ లో ఘర్షణ పడుతున్నారు. మా హీరో గొప్ప అంటే.. కాదు మా హీరో గ్రేట్ అంటూ ఫ్యాన్ వార్స్ చేసుకుంటున్నారు. అసభ్యకరమైన పదజాలంతో, అభ్యంతరకరమైన పోస్టులతో విమర్శించుకుంటున్నారు. తమ అభిమాన హీరోల వ్యక్తిగత జీవితాలను కూడా రోడ్డున పెడుతున్నారు.

టాలీవుడ్ స్టార్ హీరోలైన ప్రభాస్, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ అభిమానుల మధ్య తరచుగా ఫ్యాన్ వార్స్ జరగడం మనం చూస్తుంటాం. డైలీ ఎవరో ఒకరి మీద నెగెటివ్ హ్యాష్ ట్యాగ్స్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. లేటెస్టుగా ఎన్టీఆర్ - ప్రభాస్ ఫ్యాన్స్ మధ్య సోషల్ మీడియా వార్ హద్దులు దాటేస్తుంది. రెండు వర్గాలుగా విడిపోయి దారుణమైన కామెంట్స్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పర్సనల్ లైఫ్ గురించి, మతాల గురించి కూడా ట్రోల్స్ చేసుకుంటున్నారు.

'ఆపరేషన్ సిందూర్' 'పహల్గాం' టైటిల్స్ కోసం పోటీ పడుతున్న అగ్ర నిర్మాతలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా 'మహమ్మద్ షరీబ్ రసూల్ ఖాన్' 'ప్రభుదాస్ పాల్' గురించే పోస్టులు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ ట్యాగ్స్ ట్విట్టర్ లో నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతున్నాయి. పేర్లు చూసి పాకిస్తాన్ తీవ్రవాదులకు సంబందించిన వార్తలు అనుకొని ఓపెన్ చేస్తే.. ఇదంతా మనోళ్ల పనితనం అని అర్థమవుతోంది. మహమ్మద్ షరీబ్ రసూల్ ఖాన్ అంటూ తారక్‌ని ట్రోల్ చేస్తుంటే.. ప్రభుదాస్ పాల్ అని ప్రభాస్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# సింగిల్స్‌కు పాజిటివ్ టాక్..





అల్లు అర్జున్ తాజాగా స్పందిస్తూ సింగిల్స్ మూవీ గురించి మాట్లాడాడు. శ్రీ విష్ణు హీరోగా గీతా ఆర్ట్స్ తీసిన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో బన్నీ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. సింగిల్స్ చిత్రయూనిట్‌కు బన్నీ కంగ్రాట్స్ తెలిపాడు. షో రన్నర్, ఎంటర్టైన్మెంట్ ఇచ్చిన శ్రీవిష్ణు, వెన్నెల కిషోర్‌లకు ఆల్ ది బెస్ట్ తెలిపాడు. ఇక అసలే యుద్ధ వాతావరణం ఉండటంతో సినిమా కలెక్షన్లపై ప్రభావం కనిపించేలా ఉంది.

శ్రీ విష్ణు ప్రస్తుతం ఎంటర్టైన్మెంట్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాడు. సామజవరగమన నుంచి శ్రీ విష్ణుకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఆ తరువాత ఓం భీం బుష్, శ్వాగ్ వంటి చిత్రాలతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. అవి కమర్షియల్‌గా అంత సక్సెస్ కాలేదు. ఇక ఇప్పుడు మళ్లీ తనకు కలిసి వచ్చిన ఎంటర్టైన్మెంట్ జానర్‌ను ఎంచుకున్నాడు శ్రీ విష్ణు. చసింగిల్ అనే సినిమాతో మే 9న ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆల్రెడీ ప్రమోషన్స్‌లో శ్రీ విష్ణు దూసుకుపోయాడు.

సింగిల్ చిత్రానికి ఇప్పుడు పాజిటివ్, మౌత్ టాక్ వచ్చేసింది. మూవీ ఆద్యంతం వినోదాత్మకంగా ఉందని అంతా అంటున్నారు. మళ్లీ ఎప్పటిలానే శ్రీ విష్ణు అదరగొట్టేశాడు. ఇక ఈ చిత్రానికి బన్నీ ఆల్ ది బెస్ట్ తెలిపాడు. తన కజిన్ విద్యకి బన్నీ ఆల్ ది బెస్ట్ తెలిపాడు. శ్రీ విష్ణుకి ఆల్ ది బెస్ట్.. ఇవానా, కేతికలకు బిగ్ చీర్స్, షో రాకర్ వెన్నెల కిషోర్‌కు ఆల్ ది బెస్ట్ అని బన్నీ ట్వీట్ వేశాడు. అయితే ఈ సింగిల్ మూవీకి ఆల్రెడీ పాజిటివ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే.

శ్రీ విష్ణు సింగిల్ సినిమాతో మళ్లీ అందరినీ నవ్వించాడు. చాలా రోజులకు మళ్లీ థియేటర్లో హాయిగా అందరూ నవ్వుకుంటున్నారు. సామజ వరగమన రేంజ్‌ను మించేలా ఇందులో ఎంటర్టైన్ చేశాడు. ఫ్యామిలీ, యూత్ ఇలా అన్ని వర్గాల ఆడియెన్స్‌ను మెప్పించేలా ఈ చిత్రం ఉంది. చూస్తుంటే ఈ వీకెండ్‌కి సింగిల్ బాగానే సందడి చేసేలా కనిపిస్తోంది. శ్రీ విష్ణుకి మళ్లీ ఓ మంచి హిట్ పడేట్టుగా కనిపిస్తోంది. ఇవానా, కేతికలు కూడా ఈ హిట్టు మంచి మైలేజ్ దక్కించుకునేలా ఉన్నారు. ఇక ఎప్పటిలానే వెన్నెల కిషోర్ ఉంటే సినిమా బ్లాక్ బస్టర్ హిట్టే అని అంతా ఫిక్స్ అవుతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి సినిమా వస్తే గురి తప్పదని మరోసారి నిరూపించారు.


# హీరోకి యాక్సిడెంట్ జరిగితే సినిమాకి పాపులారిటీ

శ్రీవిష్ణు హీరోగా నటించిన తాజా చిత్రం 'చసింగిల్'. అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమాలో కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించారు. కార్తీక్ రాజు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ కామెడీ ఎంటర్టైనర్ మే 9న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి పాజిటివ్ టాక్ వస్తోంది. అయితే ఈ సినిమాలోని ఓ సన్నివేశం చిత్రీకరిస్తున్న జరిగిన విషయాన్ని శ్రీ విష్ణు వెల్లడించగా.. దీనిపై అల్లు అరవింద్ ఫన్నీ కామెంట్స్ చేశారు.

టాలీవుడ్ లో కామెడీ సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న హీరో శ్రీవిష్ణు. అందుకే అతన్ని సినీ అభిమానులు 'కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్' అని పిలుచుకుంటున్నారు. గతేడాది 'స్వాగ్' చిత్రంతో మిశ్రమ స్పందన అందుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు తనకు కలిసొచ్చిన జోనర్ లో "చసింగిల్" అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. శుక్రవారం (మే 9) థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వచ్చింది. రివ్యూలు కూడా బాగున్నాయి. ఇక ఈ సినిమాలో ఆయన ఓ సన్నివేశంలో బ్రేక్స్ లేని బైక్ తో స్టంట్ చేసినట్లుగా తెలుస్తోంది.

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో 'చసింగిల్' మూవీ తెరకెక్కింది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచీ చిత్ర యూనిట్ చాలా అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేసారు. టీజర్, ట్రైలర్ కూడా జనాల దృష్టిని ఆకర్షించాయి. విడుదలకు ముందు రోజు సింగిల్ ఫన్ బ్లాక్ అంటూ ఓ స్పెషల్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసారు. టీం అంతా కలిసి సందడి చేసిన ఈ ఈవెంట్ ఎంతో సరదాగా సాగింది. ఈ సందర్భంగా హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు సినిమాకి సంబంధించిన పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు.

'సింగిల్' మూవీలో ఓ సీన్ షూటింగ్ చేస్తున్నప్పుడు తనకు బ్రేకులు లేని బైక్ ఇచ్చారని శ్రీ విష్ణు వెల్లడించారు. "బ్రేకులు లేని బైకులు మనం చూశాం. బ్రేక్స్ పడటం పడకపోవడం తర్వాత సంగతి.. అసలు దానికి బ్రేక్ రాడ్ కూడా లేదు. షూటింగ్ అప్పుడు నన్ను అలాంటి బైక్ మీద వెళ్ళమన్నారు. బ్రేక్స్ లేవని చెబితే.. ఉన్నాయని చెప్పి మరీ పంపించారు" అని శ్రీవిష్ణు చెప్పారు. దాని గురించి నిర్మాత విద్యాని యాంకర్ సుమ ప్రశ్నించగా.. "బ్రేకులు ఉన్నాయో లేదో తెలియడానికి బైకులు ట్రైల్ చేసి ఇవ్వరు కదా" అని నవ్వుతూ అన్నారు.




అల్లు అరవింద్ మైక్ అందుకొని "లాస్ట్ షాట్ లో హీరోకి ఏదైనా యాక్సిడెంట్ అయితే సినిమాకి పాపులారిటీ వస్తుందని విద్యా అలా ప్లాన్ చేసిందేమో అని భయం" అని సరదాగా అన్నారు. 'సింగిల్' విడుదల నేపథ్యంలో ఈ వీడియో క్లిప్పింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కానీ సినిమా శ్రీవిష్ణు చెప్పిన బైక్ సీన్ లేదని పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# 62 ఏళ్ల క్రితం మరుపురాని రోజు..

రాఘవేంద్రరావు చిత్ర సీమలోకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాఘవేంద్రరావు తండ్రి ప్రకాశరావు దర్శకుడే అయినా కూడా.. కమలాకర కామేశ్వరరావు వద్ద అసిస్టెంట్‌గా కొన్ని రోజులు పని చేశారు. కమలాకర కామేశ్వరరావు దగ్గర అసిస్టెంట్‌గా కొన్ని రోజులు పని చేశారట. ఆ టైంలోనే ఆయన తీసిన పాండవ వనవాసం సినిమాకి మొదటి సారిగా క్లాప్ కొట్టారట.

దర్శకేంద్రులు కె. రాఘవేంద్రరావుకి ఎన్టీ రామారావు అంటే ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. దర్శకుడిగా రాఘవేంద్రరావు మారక ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. ఇక రాఘవేంద్రరావు తండ్రి కోవెలమూడి ప్రకాశరావు అప్పటికే మంచి దర్శకుడిగా తెలుగు చిత్ర సీమలో రాణిస్తున్నారు. తండ్రి పెద్ద దర్శకుడు అయినా రాఘవేంద్రరావు మాత్రం తన తండ్రి వద్ద అసిస్టెంట్‌గా పని చేయలేదు. కమలాకర కామేశ్వరరావు దగ్గర కొన్నాళ్ళు సహాయకుడిగా పనిచేశాడు. ఆ టైంలోనే ఎన్టీ రామారావుతో ఆయన పాండవ వనవాసం సినిమా తీస్తున్నారు.

సరిగ్గా 62 ఏళ్ళ క్రితం ఇదే రోజున అంటే.. 1963 మే 9న కె. రాఘవేంద్రరావు సహాయ దర్శకునిగా 'పాండవ వనవాసం' చిత్రానికి మహా నటుడు ఎన్టీఆర్‌పై తొలి క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నేను ఫస్ట్ క్లాప్ కొట్టిన రోజు.. అది 1963 వ సంవత్సరం.. మద్రాసు కోడంబాకంలో విజయవాహిని స్టూడియోలో ఉదయం సుమారు 7 గంటల 27 నిమిషాలు.. గడియారం చూస్తూ.. రెడీ క్లాప్ అని అన్నారు దర్శకులు పౌరాణిక బ్రహ్మ- గురువుగారు శ్రీ కమలాకర కామేశ్వరరావు.. సినీ కళామతల్లి నాతో క్లాప్ మీద ఓనమాలు దిద్దించింది.






ఇంతకీ మొట్టమొదటి క్లాప్ ఎవరిమీదో తెలుసా.? సాక్షాత్ భగవత్ స్వరూపుడు- విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రాముడు పాండవ వనవాసంలో భీమసేనుని పాత్ర.. "మనోజవం మారుతి తుల్య వేగం" అంటూ ఆంజనేయుడ్ని చూసి పాడుతుంటే నేను అలా కళ్లు పెద్దవి చేసుకుని ఆయన హావభావాలు చూసినప్పుడు ఆహా ఎంత అదృష్టవంతుడ్ని అనుకున్నాను. భీమసేనుడిది వెయ్యి ఏనుగుల బలం.. ఆంజనేయుడు బలం తనకే తెలియదు.. ఇద్దరూ వాయుపుత్రులు ఆ ఇద్దరూ- ఒకరు భీమసేనుడు రామారావు గారు, మరొకరు మా నిర్మాత ఆంజనేయులు గారు వీళ్ళిద్దరి ఆశీస్సులతో మొదలైంది నా సినిమా ప్రయాణం.. ఒక్కసారి వెనక తిరిగి చూసుకుంటే.. ఆరోజు కొట్టిన క్లాప్ ఇన్ని కోట్లమందితో క్లాప్స్ కొట్టిస్తుందని ఊహకందని విషయం' అని నాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. రాఘవేంద్రరావు ప్రస్తుతం జగదేక వీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్‌తో బిజీగా ఉన్నారు.

నటిగా స్టార్ హీరోయిన్ అనిపించుకున్న సమంత నిర్మాతగా మారింది. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'లో ఆమె నటిస్తూ నిర్మించిన తొలి చిత్రం 'శుభం' నేడు (మే 09) థియేటర్స్‌లో విడుదలై పాజిటివ్ టాక్‌ని రాబట్టింది. ఆడాళ్లకి సీరియల్‌కి ఉన్న బంధం ఫెవికాల్ బంధం లాంటింది. ఒక్కసారి అతుక్కుందంటే ఎంత లాగినా సా..గుతుంది తప్పితే అస్సలు వదలదు. సీరియల్స్ పిచ్చి కూడా పీక్స్‌లోనే ఉంటుంది. ఏళ్లకి ఏళ్లు సా.. గదీస్తూ అసలు ఎప్పుడు 'శుభం' కార్డ్ పడుతుంతో తెలియని సీరియల్ కథాంశంతో వచ్చి చిత్రం 'శుభం'. సినిమాపై ఉన్న నమ్మకంతో రెండు మూడు రోజులు ముందుగానే ప్రీమియర్ షోలను ప్రదర్శించగా ఇండస్ట్రీ వర్గాల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే శుక్రవారం నాడు విడుదలైన ఈ చిత్రానికి ఫస్ట్ షో నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. శుభం మూవీ రివ్యూ కోసం ఇక్కడ క్లిక్ చేయండి. ?? 'శుభం' మూవీ రివ్యూ.. సమంతకి శుభమ్‌తో పాటు లాభమ్

## దుల్లగొట్టేసిన నర్సీపట్నం కుర్రోడు



కాగా ఈ సినిమాలో 'ఆల్ఫా మేల్'గా కీలకపాత్రలో నటించిన గవిరెడ్డి శ్రీనివాసరావు కామెడీ టైమింగ్‌తో అదరగొట్టేశాడు. క్రాక్, వీరసింహారెడ్డి తదితర చిత్రాలకు రచయితగా, కో రైటర్‌గా పనిచేసి..

అనుభించు రాజా, సీతమ్మ అందాలు రామయ్య చిత్రాలు వంటి సినిమాలను డైరెక్ట్ చేసిన నర్సీపట్నం కుర్రాడు గవిరెడ్డి శ్రీనివాసరావు శుభం సినిమాలో ఆల్ఫా పురుషుడిగా ఫుల్ లెంగ్త్ రోల్ చేశారు.

# తప్పకుండా సినిమాలు తీస్తా.. బ్లాక్ బస్టర్స్ ఇస్తా

బండ్ల గణేష్ సినిమాలు తీసి చాలా కాలం అవుతోంది. చాలా గ్యాప్ తరువాత సరిలేరు నీకెవ్వరు అనే సినిమాలో నటించాడు. మూవీ విడుదలైన తరువాత తన పాత్రకు వచ్చిన విమర్శలకు బండ్లన్న బాధపడ్డాడు. అలాంటి పాత్రలు ఇంకో సారి చేయను అని బహిరంగంగానే చెప్పేశాడు బండ్ల గణేష్. ఇక నటించడం కన్నా.. నిర్మించడం బెటర్ అని అప్పుడే బండ్ల గణేష్ చెప్పాడు. రాజకీయాలకు ఇక దూరం అని బండ్ల గణేష్ ప్రకటించాడు. కానీ మళ్లీ రాజకీయాలతోనే బిజీగా ఉంటున్నాడు.



గబ్బర్ సింగ్ రీ రిలీజ్ టైంలోనూ ఇకపై సినిమాలే తీస్తానని అన్నాడు. కానీ ఇంత వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. చేస్తే స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలే తీస్తా అని అప్పట్లో అన్నాడు. కానీ మళ్లీ మనసు మార్చుకుని.. మంచి కాన్సెప్ట్ ఉంటే ఎవరితో అయినా సినిమాలు చేస్తానని అన్నాడు. మాటలు మాత్రం చాలానే వస్తున్నాయి.. కానీ చేతలు మాత్రం అడుగు కూడా ముందుకు పడటం లేదనిపిస్తోంది. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ టైంలో హంగామా చేసిన బండ్ల గణేష్ మళ్లీ ఇంత వరకు సినిమాల అప్డేట్ ఇవ్వలేదు. అసలు బండ్లన్న కథలు వింటున్నాడా? హీరోల్ని అప్రోచ్ అవుతున్నాడా? అన్నది తెలియడం లేదు. తాజాగా ఓ నెటిజన్ వేసిన ట్వీట్‌కు మాత్రం బండ్ల గణేష్ రిప్లై ఇచ్చాడు. ఒకప్పుడు నిర్మాతగా దూసుకుపోయిన బండ్లన్న ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు? ఎందుకు సినిమాలు తీయడం లేదు అని అడిగాడు. దీనికి సమాధానంగా బండ్ల గణేష్ స్పందించాడు. తిరుమల కొండ మీద నుంచి చెప్తున్నా.. తప్పకుండా సినిమాలు తీస్తా.. బ్లాక్ బస్టర్స్ ఇస్తా అని అంటున్నాడు. మరి ఈ మాట మీద అయినా బండ్లన్న నిలబడతాడా? లేదా? అన్నది చూడాలి. బండ్ల గణేష్ మాత్రం సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటాడు. ఎవరికైనా ఏదైనా సాయం కావాలంటే చేస్తాడు. ఇక పవన్ కళ్యాణ్ గురించి బండ్లన్న ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటాడు. ఆ మధ్య పవన్ కళ్యాణ్ హెల్త్ బాగా లేదని తెలియడంతో ట్విట్టర్ వేదికగా స్పందించాడు బండ్లన్న. త్వరగా కోలుకోవాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను అంటూ ట్వీట్ వేశాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,